కొమ్ము శ్రీనివాస్ 9666 023180, 8096 660656

తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :21 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం మే 04, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం

- దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం
- దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం
- మరోఆరు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ
- అంగోలా అధ్యక్షుడి పర్యనటతో సంయుక్త మీడియా సమావేశం



**న్యూఢిల్లీ,మే3(తెలుగు వెలుగు):** మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోడీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల

వివరాలు 2లో

## మణిపూర్ మంటలకు రెండేళ్లు

- మోడీ రాజధర్మం మరిచారు: ఖర్గే
- వెలివేసినట్లుగా వ్యవహారం
- ఈ మధ్యకాలంలో విదేశీ పర్యటనలు



**న్యూఢిల్లీ, మే3(తెలుగు వెలుగు):** దేశ ప్రధాని అయ్యి ఉండి రాజధర్మం అనే కనీస బాధ్యతను నరేంద్ర మోడీ నిర్వర్తించలేదని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే శనివారం నిందించారు. మణిపూర్‌లో తెగల ఘర్షణలు హింసాకాండ ఆరంభమయ్యి రెండేళ్లు కావస్తోంది దేశంలో ఎక్కడ ఎటువంటి కల్లోలం చెలరేగినా, జనం మధ్య ఘర్షణలు చెలరేగినా ప్రధాని అక్కడికి వెళ్లడం ,

వివరాలు 2లో

## కేంద్రం కులగణన నిర్ణయం

### రాష్ట్ర ప్రభుత్వం విజయం: భట్టి



**ఖమ్మం,మే3(తెలుగు వెలుగు):** కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న తాజా నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయానికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని మల్లన్నపాలెం గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిగా కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టు-కుని ప్రభుత్వం అన్ని నిర్ణయాల్లో కులగణనను

వివరాలు 2లో




## కుల సర్వేను తప్పుపట్టడం తెలంగాణ ప్రజలను అవమానించడమే: బిసి కమిషన్

**హైదరాబాద్,మే3(తెలుగు వెలుగు):** తెలంగాణలో జరిగిన కుల సర్వేను తప్పుపట్టడం పట్ల తెలంగాణ బిసి కమిషన్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. సెన్సెస్ జరుపటం అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందనే విషయం నిస్సందేహం అయినా తెలంగాణలో జరిగిన కుల సర్వే,

వివరాలు 2లో

## 42సార్లు ఢిల్లీ వెళ్లినా ఏం లాభం..?

- ఉపాధి కూలీల పనిదినాలు తగ్గినా పట్టింపేది
- సిఎం రేవంత్‌పై హరీశ్‌రావు విమర్శలు



**హైదరాబాద్,మే3(తెలుగు వెలుగు):**ఉపాధి హామీ పనిదినాలు 2024-25 సంవత్సరానికి 12.22 కోట్ల నుంచి 6.5 కోట్లకు తగ్గాయని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 42 సార్లు దిల్లీ వెళ్లినా ఉపాధి పనిదినాలు సగం తగ్గాయని విమర్శించారు. విషయం తెలిసినా కాంగ్రెస్, భాజపా ఎంపీలు మౌనంగా ఉన్నారని

వివరాలు 2లో



## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

- సన్నం బియ్యం పంపిణీపై మంత్రి పొన్నం వెల్లడి
- హిమాయత్ నగర్‌లో బియ్యం పంపిణీ ప్రారంభించిన మంత్రి

**హైదరాబాద్,మే3(తెలుగు వెలుగు):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. భారతదేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ

వివరాలు 2లో

## మిస్ వరల్డ్ పోటీలకు భారీగా ఏర్పాట్లు

లోటుపాట్లు లేకుండా చూడాలని సిఎస్ ఆదేశం



**హైదరాబాద్,మే3(తెలుగు వెలుగు):**ఈ నెల 10వ తేదీ నుండి హైదరాబాద్‌లో జరగనున్న మిస్ వరల్డ్ 2025కు సంబంధించిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సీనియర్ పోలీసు అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి -టె-లికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విస్తృత స్థాయి ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఇటివల నిర్వహించిన సమీక్ష సమావేశంలో సూచించిన విధంగా చేపట్టిన

వివరాలు 2లో

## ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్

- రైతులకు అందిస్తున్న సహకారంతోనే సాధ్యం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హనుమకొండ,మే3(తెలుగు వెలుగు):** ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండ కలెక్టరేట్‌లో

వివరాలు 2లో

## తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు

- పలు జిల్లాలకు వాతావరణశాఖ హెచ్చరిక



**హైదరాబాద్,మే3(తెలుగు వెలుగు):** తెలంగాణలో వాతావరణం ఒక్కోలా మారిపోతుంది. అప్పటి వరకు వేడి గాలులు, ఎండవేడిమితో అల్లాడిపో తున్న ప్రజలకు సాయంత్రం కాగానే చల్లటి వాతావరణం ఉపశమనాన్ని ఇస్తోంది. అంతేకాకుండా ఉన్నట్టుండి వర్షాలు కూడా పడుతు న్నాయి. ఉదయం ఎండగా ఉంటూ.. సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉండగా.. వర్షాలపై వాతావరణ శాఖ కీలక ప్రకటనచేసింది.

వివరాలు 2లో

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# కేంద్రం కులగణన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. కులగణన సర్వే ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలన్న డిమాండ్ చేసిన సంగతి ఆయన గుర్తు చేశారు. కానీ అప్పట్లో కేంద్రం స్పందించకపోయినప్పటికీ, ఇప్పుడు ప్రజల ఒత్తిడికి తలొగ్గి కులగణన చేపట్టేందుకు ఒప్పుకున్నట్టు- తెలిపారు. ఇన్నాళ్లు రాష్ట్రంలో జరిగిన కులగణనను విమర్శించిన బీజేపీ ఇప్పుడు అదే మార్గాన్ని అనుసరించడాన్ని సానుకూల పరిణామంగా అభివర్ణించారు. రాష్ట్రంలోని బీసీలు ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అండగా నిలవాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

## మిస్ వరల్డ్ పోటీలకు భారీగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లపై సవివరమైన నివేదికను అందించాలని సీఎస్ అధికారులకు సూచించారు. పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుండి వచ్చే అతిథులకు ఎటు-వంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు- చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. విమానాశ్రయం, హోటల్స్, అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించే వేదికల వద్ద గట్టి భద్రతను కల్పించాలన్నారు. పోటీ-దారుల కోసం సవివరమైన బుక్‌లెట్ సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దాలని జీహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. డీజిపి జితేందర్, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఇతర అధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## రంగనాయక సాగర్‌లో ప్రమాదం

### - సరదాగా ఈత కొడుతూ ఇద్దరు గల్లంతు

**సిద్దిపేట,మే3(తెలుగు వెలుగు):** జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. చిన్నకోడూర్ మండలంలోని రంగనాయక సాగర్ రిజర్వాయర్‌లో శనివారం నలుగురు గల్లంతయ్యారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు. ప్రమాదవశాత్తు రిజర్వాయర్‌లో మునిగి ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. మృతులను మిరాజ్ (15), అర్బాస్ (15)గా గుర్తించారు. వరంగల్‌కు చెందిన రెండు కుటుంబాలు హైదరాబాద్ వెళ్తూ.. మార్గమధ్యంలో రంగనాయక్ సాగర్ వద్ద ఆగాయి. సరదాగా ఈత కొడుతుండగా.. వీరిద్దరూ నీట మునిగారు. కొద్దిసేపటికి గుర్తించిన కుటుంబ సభ్యులు.. వారి కోసం ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదు. కొద్దిసేపటి తర్వాత మిరాజ్ మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. అర్బాస్ మృతదేహం కోసం గాలిస్తున్నారు. స్థానికుల సహాయంతో గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఘటన స్థలంలో పోలీసులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో అక్కాచెల్లెళ్ల మృతి

### - మలేషయాలో ఉన్న తండ్రిని రప్పించేలా కెటిఆర్ ఏర్పాట్లు

**హైదరాబాద్,మే3(తెలుగు వెలుగు):** నిర్మల్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పెంబి మండలం లోతేర తండాకు చెందిన అక్కాచెల్లెళ్లు బాణావత్ మంజుల, బాణావత్ అశ్వినీలు శుక్రవారం ఎంసెట్ పరీక్ష రాసి తిరిగే సమయంలో ఆర్మూర్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా విషాదాన్ని మిగిల్చగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. బాధిత కుటుంబానికి పూర్తి మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చిన కేటీఆర్, మృతుల తండ్రి బాణావత్ రెడ్డి ఉపాధి నిమిత్తం మలేషియాలో ఉండటాన్ని గమనించి, వెంటనే ఆయనను తెలంగాణకు తీసుకురావడానికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. కేటీఆర్ ఆదేశాల మేరకు ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి అర్థరాత్రి దాకా వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుల మేనమామ కుటుంబానికి అండగా నిలిచి, వైద్యులు, అధికారులు, పోలీసులతో సమన్వయం చేసి మరణానంతర ప్రక్రియను వేగవంతం చేశారు. అనంతరం మృతదేహాలను అంబులెన్స్ ద్వారా స్వగ్రామం లోతేర తండాకు తరలించి, అంత్యక్రియలకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. చిన్నవయసులోనే ప్రాణాలు కోల్పోయిన మంజుల, అశ్వినీలు భవిష్యత్తులో ఎంతో సాధించగలిగే విద్యార్థినులు అని, వారి మృతి తీరనిగాయమన్నారు. విదేశాల్లో ఉన్న తండ్రిని వెంటనే రావాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో కేటీఆర్ తక్షణ చర్యలు చేపట్టారని తెలిపారు.



# మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం

(మొదటి పేజీ తరువాయి)

బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు.ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టు-ముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కో రాక సందర్భంగా ఆయనతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ -ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాం.. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచామని అన్నారు.

# మణిపూర్ మంటలకు రెండేళ్లు

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితిని చక్కదిద్దేందుకు యత్నించడం రాజధర్మం, పదవిలో ఉన్నందుకు చేయాల్సిన కనీస కర్తవ్యం . అయితే ఆయన ఇప్పటికీ కూడా మణిపూర్ సందర్శనకు వెళ్లలేదు. బాధితులను పరామర్శించలేదని , ఇంతకూ ప్రధాని మోడీకి మణిపూర్ ఘర్షణలు 2023 మే 3 వ తేదీన ఆరంభమయిన విషయం గుర్తుందా? అని ఖర్గే నిలదీశారు.రెండేళ్లుగా రక్తసిక్త రీతిలో మణిపూర్ కుంటుతోంది.ఈ ప్రాంత ప్రజల కంటనీరు తుడిచే , కనీసం పలకరించి తానున్నానని తెలిపే బాధ్యత ప్రధానికి లేదా? అని ఖర్గే నిలదీశారు. ఇప్పటికి మణిపూర్‌లో ఎక్కడా సామరస్యం జాడలేకుండా పోయింది. రెండు రోజుల క్రితమే తమెన్‌లాంగ్ ప్రాంతం తెగల మధ్య సంకుల సమరం జరిగిందని తెలిపారు. ఎందరో గాయపడ్డారని చెప్పారు. ఇప్పటివరకూ మణిపూర్ ఘర్షణలలోదాదాపుగా 260 మందికి పైగా అకాల మరణం చెందారు. వేలాదిగా గాయపడ్డారు. లక్షలాదిగా నిరాశ్రయులు అయ్యి , రాదార్లపై తలదాచుకుంటున్నారు. మణిపూరీయులు అంటే ప్రధానికి ఎందుకీ ఈసడింపు? నిర్లక్ష్యం? వారి ప్రాణాలు గాలిలో దీపాలు కావల్సిందేనా? అని ఆవేదన వ్యక్తం చేశారు.రెండేళ్ల కాలంలో ప్రధాని మోడీ ఎటువంటి సంకోచాలు లేకుండా 44 విదేశీ పర్యటనలకు సకల సౌఖ్యాలతో రాజమర్యాదలతో వెళ్లి వచ్చారు. ఇది ప్రభుత్వాధినేతగా అవసరమే. ఇక దేశవ్యాప్తంగా అధికారిక పర్యటనల పేరిట 250 వరకూ దేశీయ పర్యటనలు జరిపారు. అయితే ప్రధానికి ఈ మధ్యకాలలో కనీసం పట్టుమని పది నిమిషాలు అయినా మణిపూర్‌లో విడిది చేయాల్సిన అవసరం లేదా? మోడీ వచ్చి వెళ్లగానే సమస్య పరిష్కారం అవుతుందని కాదు కానీ అక్కడి బాధితులలో కనీస ఆత్మస్థయిర్యం పెరగుతుందని ఖర్గే మండిపడ్డారు.**కేంద్రం పాటిస్తోన్న మణిపూర్ వెలి..** రెండేళ్లుగా ప్రధాని మోడి మణిపూర్‌ను వెలివేశారు. మణిపూర్ పరిస్థితిని చక్కదిద్దడంలో హోం మంత్రి అమిత్ షా విఫలం అయ్యారని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ విమర్శించారు. కేంద్రం ఇప్పటికైనా స్పందించాలి. లేదా మణిపూర్ విషయంలో ఏమి చేయలేకపొయ్యామని మోడీ షా ద్వయం అంగీకరించాల్సి ఉంటుందని ఆయన శనివారం తెలిపారు. మణిపూర్ పరిస్థితిని చక్కదిద్దడంలో కేంద్రం పూర్తి స్థాయిలో వైఫల్యం చెందిందని కాంగ్రెస్ విమర్శించింది.

# కుల సర్వేను తప్పుపట్టడం తెలంగాణ ప్రజలను అవమానించడమే: బిసి కమిషన్

(మొదటి పేజీ తరువాయి)

కులగణనను ఏమాత్రం తీసిపోకుండా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్నామని బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ తెలిపారు. రాష్ట్ర ప్రజలల్లో ఏ కులానికి చెందినవారు ఎంత సంఖ్యలో ఉన్నారో వారి రాజకీయ, ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ పరిస్థితులను సమగ్రంగా ఇంటింటికి వెళ్ళి విచారించడం జరిగిందన్నారు.సర్వే జరిగిన 2 దశలలో 1,12,36,849 కుటుంబాలను (97.10శాతం) కవర్ చేసినట్లు వెల్లడించారు. 94,261 ఎన్యుమరేషన్ల బ్లాక్‌లను ఏర్పాటు చేసి, 1,03,889 ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్ల ద్వారా సమాచారాన్ని సేకరించినట్లు తెలిపారు. ఇంత పకడ్బందీగా చేసిన సర్వేను తప్పుల తడకగా పేర్కొనడం తెలంగాణ ప్రజలను అవమానించడమే నని ఆయనన్నారు. ఈ సర్వే సమాచారం ఆధారంగా అసెంబ్లీలో దీనిపై పూర్తిస్థాయిలో చర్చ జరిగి, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2 బిల్లులను కూడా పాస్ చేయడం జరిగిందన్నారు. ఇందుకు పార్టీలకతీతంగా అన్ని పక్షాల వారు కూడా ఆమోదించడం జరిగిందన్నారు. 2021లో జరగాల్సిన సెన్సస్ ఇప్పటివరకు జరగకపోవటానికి బాధ్యులెవరో తెలంగాణ సర్వేను తప్పుపడుతున్న వారు తేల్చి చెప్పాలన్నారు.బిసిలకు వారున్న సంఖ్య ఆధారంగా ప్రాధాన్యత, రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణలో కుల సర్వే జరిగిందని నిరంజన్ తెలిపారు. తెలంగాణలో సర్వే తర్వాత దేశవ్యాప్తంగా ప్రజల్లో కలిగిన ఉలికిపాటుతో జనగణన, కులగణన చేస్తామని కేంద్రం ప్రకటించడం సంతోశకరమైనా కేంద్రం చేపట్టే ఈ కులగణన, తద్వారా బిసిలకు జరిగే మేలు ఏమిటో స్పష్టం చేయలేదన్నారు. తెలంగాణలో సర్వేను అభాసుపాలు చేసే ప్రయత్నంకన్నా, కేంద్ర ప్రభుత్వంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు అసెంబ్లీలో ఆమోదించి పంపిన బిల్లులకు చట్టబద్ధత కలిగించే విధంగా ప్రయత్నిస్తే తెలంగాణ ప్రజలు హర్షిస్తారని నిరంజన్ అన్నారు.

# 42సార్లు ఢిల్లీ వెళ్లినా ఏం లాభం..?

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు 4 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే కూలీల పనిదినాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని హరీష్‌రావు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటు-ందని హరీష్‌రావు మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా నరేగా పనిదినాలను కేంద్రం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్రం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

(మొదటి పేజీ తరువాయి)

సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని.. ఈ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఎన్నికల కోడ్ వల్ల ఏప్రిల్ నెలలో సన్న బియ్యం పంపిణీ చేయలేదన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి హైదరాబాద్‌లోని 653 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కనీసం మార్పులు చేర్పులు కూడా చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజావాణి అప్లికేషన్, రెగ్యులర్‌గా ఎమ్మార్వో ఆఫీస్‌ల నుంచి వచ్చిన అప్లికేషన్‌ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధిపై ముందుకు వెళ్తామన్నారు. హైదరాబాద్ ప్రజలు ఈ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకొని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

# తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

పలు జిల్లాల్లో భారీ వర్షాలు ముంచెత్త నున్నట్లుపేర్కొంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం పూట ఎండలు దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు- వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాలో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ వాఖ ప్రకటించింది. ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్ నల్లగొండ, వరంగల్, జనగాం, సూర్యాపేట, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తమంగా ఉండగాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలకు రైతులు అల్లాడిపోతున్నారు. ఇటీ-వల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురవగా.. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రాకముందే వర్షానికి దెబ్బతినడంతో రైతులు బాధ వర్ణణాతీతమనే చెప్పుకోవాలి. ఈదురుగాలలు, ఉరుములు, మెరుపులతో పాటు- వడగళ్ల వర్షంతో పంటలకు అపారనష్టం వాటిల్లింది.

# గొర్రెల స్కామ్ నిందితులను వదలం: సీతక్క



**మహబూబాబాద్,మే3(తెలుగు వెలుగు):** గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదలమని మంత్రి సీతక్క హెచ్చరించారు. గొర్లు, చేపల పథకంలో సహా ఎందులో అవినీతి జరిగినా వదలమని అన్నారు. శనివారం కొత్తగూడ మండలం బత్తులపల్లిలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినుత్నగా అమలు చేస్తామని ప్రకటించారు. రామప్ప వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రపంచ దేశాల సుందరీమణులను ఆహ్వానిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. కలెక్టర్ వెరిఫై చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని.. రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదేనని.. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్, వ్యవసాయ శాఖలకు ప్రాధాన్యత ఇస్తున్నామని.. ఇందులో భాగంగానే ఏ రాష్ట్రంలో పండని విధంగా తెలంగాణలో వానాకాలం, యాసంగిలో వరి పండిందని తెలిపారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారని.. రెండు సీజన్లలో రబీ, యాసంగి సీజన్లలో సన్న ధాన్యానికి రూ.500 రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌ను ఇస్తోందని.. ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. ఎఫ్‌సీఐకు ధాన్యం అమ్మే రాష్ట్రాల్లో తెలంగాణే ముందు వరుసలో ఉందని తెలిపారు. దేవాధుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవున్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్‌ను కూడా సందర్శించామన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు- తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీ-ఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను ఈ సీజన్‌లో పూర్తి చేస్తామన్నారు. రైతులకు నీరందించి సాగును సస్యశ్యామలంగా చేయడానికి కృషి చేస్తిన్నామన్నారు. రైతన్నల అద్భుతంగా పంటలను పండించారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల నుంచి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తోందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు అందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం, 04 మే 2025




# మమత మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన నాయకులు

తెలంగాణ ఉద్యమ నాయకుడు, కానుకుంట మాజీ ఎంపీటీసీ గుండగల్ల భూదయ్యా సతీమణి మమత శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ వార్త తెలిసిన వెంటనే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు కుమార్ గౌడ్ మమత భౌతికకాయాన్ని సందర్శించి ఆమెకు నివాళులు అర్పించారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సంతాపం వ్యక్తం చేశారు. భూదయ్యను పరామర్శించి ఓదార్చారు.కుటుంబ సభ్యులకుధైర్యంగా ఉండాలి అని చెప్పారు.





ఈరోజు రామచంద్రపురం డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించిన మల్లికార్జున నగర్ పార్క్ ను రేపు గౌరవ ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించనున్న సందర్భంగా ఈరోజు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్,డిఈ నరేందర్,ఎఈ దివ్య మరియు కాలనీ అధ్యక్షులు రఘు రామ్ రెడ్డి మరియు వారి కార్యవర్గ సభ్యులతో కలిసి రేపు జరగనున్న ప్రారంభోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ గారు.వారితో కాలనీ సభ్యులు విఠల్,బాల్ రెడ్డి,బలరాం,సిఎం మల్లేష్ తదితరులు.





ఈరోజు భారతి నగర్ డివిజన్ పరిధి లోని ఎల్. ఐ.జి కాలనీ బస్ స్టాప్ వద్ద గల.శ్రీ కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం లో పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారి ఆధ్వర్యం లో మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి గారి పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి గారు ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన జనరల్ మెడిసిన్,కంటి పరీక్ష,ఆయుర్వేద,డెంటల్ శిబిరం ను ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో భూపాల్ రెడ్డి కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి,రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,ఆలయం సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించిన శ్రీభేరి వెంకటమ్మ వెంకటయ్య యాదవ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ భేరి రామచందర్ యాదవ్







శ్రీ బేరీ వెంకటమ్మ వెంకటయ్య యాదవ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ భేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో నేతాజీ నగర్ కాలనీలో 10వ తరగతిలో ఉత్తీర్ణత మరియు మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి అని అన్నారు. బాగా చదువుకొని ఐఏఎస్ ఐపీఎస్ నుంచి ఉన్నత పదవులు సాధించాలని ఆపై ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. శ్రీ భేరి వెంకటమ్మ వెంకటయ్య యాదవ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు స్టడీ మెటీరియల్స్ ప్రతి ఏటా అందించడం జరుగుతుంది. విద్యార్థులు అన్ని రంగాల్లో విజయం సాధించాలని దానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ వారు మాట్లాడుతూ శ్రీ భేరి రామచందర్ యాదవ్ గారు తమ అమ్మ నాయన పేరు మీద ట్రస్ట్ స్థాపించి ఎంతో మంది పేద విద్యార్థులను చదివించడం జరుగుతుంది అని అన్నారు.ఒక విద్యార్థిని ఐఏఎస్ కూడా చదివించడం జరుగుతుంది అని అన్నారు. ఇది వారి గొప్ప సేవకు మరియు చదువుపై వారికున్న ఇష్టానికి నిదర్శనమని అన్నారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు.విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో తమ సత్తా చాటాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, భీమ్రావు నాయక్ టీచర్ బేరి సంధ్య యాదవ్, అసోసియేషన్ పెద్దలు యువజన నాయకులు విద్యార్థి బి సంజన మార్కులు 544, తండ్రి బి నరేష్ నాయక్, సహస్ర మార్కులు 505, తండ్రి రమేష్ గుప్తా, రమ్య,, వర్షిత మార్కులు 448, తండ్రి శీను రాజేశ్వరి, నేహా మార్కులు 487, ఖలీల్ ఫర్జానా, సాయి చరణ్ నాయక్ మార్కులు506, భీమ్రావు నాయక్ యశోద, విద్యార్థులకు ఘనంగా సన్మానం చేశారు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పై చదువులు చదివే పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు ట్రస్ట్ చైర్మన్ బేరి రామచందర్ యాదవ్ తెలిపారు ఫెయిల్ అయిన విద్యార్థులు అధర్య పడకుండా రాబోయే సప్లమెంటరీ ఎగ్జామ్ మంచిగా రాసి పాస్ కావాలని కోరుకున్నారు ఇట్లు మీ బేరి రామచందర్ యాదవ్

# శోభాయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ




విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ సాధు నగర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మే 22 హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ శివమారుతి గీతా అయ్యప్ప మందిరంలోలి జరిగింది. ముఖ్య అతిథిగా పాలమూరు విభాగ్ సహా కార్యదర్శి మఠం రాచయ్య చేతుల మీదుగా శోభయాత్ర గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లొ బజరంగ్ దళ్ జిల్లా సురక్ష ప్రముఖ్ ప్యాట వంశీ, ప్రఖండ ప్రముఖ్ రోళ్ళ గిరి, విశ్వ హిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు బిజినెపల్లి రంగయ్య, కార్యదర్శి బాల బ్రహ్మ చారి, ప్రఖండ ప్రముఖ్ రోళ్ల గిరి, షాద్నగర్ నగర విహెచ్ పి అధ్యక్షులు ఏముల సందీప్, కార్యదర్శి వడ్యాల రుషికేష్, కోశాధికారి దిలీప్ రెడ్డి, విహెచ్పి పసులది హన్మంత్ రెడ్డి, హిందువాహిని చెట్ల వెంకటేష్, గుడాల రమేష్, అమ్మాపూరమ్ శేఖర్, పశు లేటి శ్రవణ్, కోట జనార్ధన్, కాసోజీ శివ, యువ నాయకులు పబ్బతి మధుసూదన్ రెడ్డి, కాట సుధీర్, గజేందర్, సాయి కిరణ్ బజరంగ్ దళ్, హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10 శాతం భూమిని కబ్జా నుండి కాపాడండి

- మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందించిన బాబు నాయక్





కోట్ల రూపాయల విలువైన గ్రామపంచాయతీ చెందిన పల్లి శాతం భూమిని కబ్జాకోరులు ఆక్రమిం చారని, ఆ భూమిని స్వాధీనంలోకి తీసుకొని కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ షాద్నగర్ మున్సిపల్ కమిషనర్ సునీతకు బాబు నాయక్ అనే యువకుడు లిఖితపూర్వక ఫిర్యాదు చేశాడు. ఫరూక్ నగర్ మండలం లోని చటాన్ పల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 649 నందు వెంచర్ చేసిన సమయంలో గ్రామ పంచాయతీకి పది శాతం భూమి కింద 2004 సంవత్సరంలో రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్ 7637/2004 ద్వారా గ్రామ పంచాయితీ కి రిజిస్టర్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు పది శాతం భూమి విలువ ప్రస్తుతం మార్కెట్లో కోట్ల రూపాయలు గా ఉందని, పది శాతం భూమిని కొందరు కబ్జా చేసి ఆక్రమించినట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ చెందిన 10% భూమిని కబ్జా నుండి కాపాడి, కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలి కోరారు

# గిరిజన జాతికి విజయ్ దేవరకొండ క్షమాపణ చెప్పాలి..

- విజయ్ దేవరకొండ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి
- గిరిజన యువనేత ఆకాష్ నాయక్



గిరిజనుల ఆత్మగౌరాణి కించపరిచే వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు విజయ్ దేవరకొండపై చర్యలు తీసుకోవాలి. 26-04-2025 జరిగిన, రెట్రో సినిమా ఫ్రీ రిలీజ్ ఈవెంట్లో విజయ్ దేవరకొండ చేసిన వ్యాఖ్యలు గిరిజనుల మనోభావాలను త్రీవంగా దెబ్బ తీసే విధంగా వ్యాఖ్యలు చేయడంపై గిరిజనులు విజయ్ దేవరకొండ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 500 సంవత్సరాల క్రితం వారు బుద్ధి లేకుండా కొట్టుకున్నారు అనే వ్యాఖ్యాలతో మాట్లాడటం అసహ్యకరమైనది, హేయమైనది. ఈ వ్యాఖ్యలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం శిక్షర్హమైనవి. ఈరోజు గిరిజన నాయకులు జిల్లెడు చౌదరిగూడ మండలం పోలీస్ స్టేషన్లో విజయ్ దేవరకొండపై చౌదరిగుడా మండల ఎస్ఐ విజయ్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. తక్షణమే విజయ్ దేవరకొండపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి విచారణ జరిపించి గిరిజనులకు క్షమాపణ అడగాలని డిమాండ్ చేస్తూ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ పాదాల మీద పడి క్షమాపణ అడగాలని గిరిజన నాయకులు డిమాండ్ చేశారు..

# ఫీల్డ్ అసిస్టెంట్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్



మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కూలీలకు రోజువారి హాజరు మరియు కొలతలు వివరాలు తీసుకున్న. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల నాలుగు నెలల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం షాద్నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు షాద్నగర్ ఆర్డీవో అధికారికి విన్నవించారు ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు రాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వాళ్లకి జీతాలు రాకపోవడంతో ఉపాధి కార్మికులకు పని కూడా చూపెట్టలేక పోతున్నారు కాబట్టి వెంటనే ప్రభుత్వం స్పందించి వారి జీతాలను వెంటనే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 18000 ఇచ్చి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం. ఉద్యోగ భద్రత కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ల అర్హతను బట్టి ప్రమోషన్లు కల్పించాలని లేనిచో ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు కార్మికులు అందరు కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం నాయకులు రత్నం. యాదయ్య. కృష్ణయ్య శ్రీనివాస్. శంకర్. కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో చౌదరిగూడ మండలంలో మహిళా నాయకత్వానికి బలమైన పునాది

- పోరాడుదాం బీసీల రాజ్యం సాధించేంత వరకు










చౌదరిగూడ మండలం గాలిగూడ గ్రామంలో బీసీ సేన చౌదరిగూడ మండల మహిళా మండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వార్డుల వారిగా మహిళా కమిటీలను నియమించడం జరిగింది ఈ కార్యక్రమానికి బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ జిల్లా యువత అధ్యక్షులు శివ జిల్లా నాయకులు సదర్ శ్రీను అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్పా,అసెంబ్లీ మహిళా అధ్యక్షులు వరలక్ష్మి అసెంబ్లీ మహిళా కన్వీనర్ చెరుకు మమత పరుఖ్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ పరుఖ్ నగర్ మహిళా అధ్యక్షులు జలజ టౌన్ మహిళా అధ్యక్షులు భాగ్యలక్ష్మి నాయకులు స్రవంతి తదితరులు హాజరై మాట్లాడుతూ మా చౌదరిగూడ మండలంలో, గాలిగూడ గ్రామంలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి హాజరై ఉన్న ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక అభినందనలు. ప్రత్యేకించి ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించిన మా బీసీ సేన మహిళా మండల అధ్యక్షురాలు శ్రీమతి ప్యాట జయ శ్రీకాంత్ కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. బీసీల హక్కులు %-% ఇవి మాకు ఎవరు బహుమానం ఇచ్చింది కాదు. ఇవి మా కష్టంతో, పోరాటంతో సంపాదించుకున్న హక్కులు. అనేక దశాబ్దాలుగా బీసీ వర్గాలు దేశాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించాయి. కానీ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బలహీనంగా ఉండేలా చేస్తున్న యవస్తాను మార్చడం కోసం బీసీ సేన ఏర్పడింది.ఈరోజు మనం మహిళా కమిటీలను నియమించడం ఒక చిన్న కార్యక్రమం కాదు %-% ఇది ఒక పెద్ద మార్పు దిశగా తీసుకున్న తొలి అడుగు. మహిళల పాత్ర ఇప్పుడు మరింత కీలకం అయింది. ప్రతి ఇంటిలో, ప్రతి కాలనీలో, ప్రతి వాడలో బీసీ మహిళలు నడిపించే సంఘటనలు మనం చూడాలి.నాయకత్వం అణగారిన వర్గాల నుండి రావాలి. మన బీసీ యువత, మహిళలు రాజకీయాల్లోకి రావాలి. ఇవాళ ఏర్పడిన కమిటీలను చూస్తే గర్వంగా ఉంది. మీరు ఒక్కొక్కరు ఓ పిల్లర్ లాంటి నాయకురాలు కావాలి. ప్రతి బీసీ ఇంటికి మీరు సపోర్ట్ కావాలి. ఈ పోరాటం మనకోసం కాదు, మన తరువాతి తరం కోసం. నేడు మీరు చూపిన నాయకత్వం, రేపు ఈ గ్రామం మారడానికి కారణం అవుతుంది..

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**- ఎమ్మెల్యే శంకర్, మాజీ కౌన్సిలర్ సరిత యాదగిరి యాదవ్‌లను అభినందిస్తున్న కాలనీవాసులు**



అభివృద్ధిలో భాగంగా శనివారం షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు భగత్ సింగ్ కాలనీలో తులసి రామ్ ఇంటి నుండి రమేష్ ఇంటి వరకు సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిన్న శంకుస్థాపన చేసిన అధికారులు సీసీ రోడ్డు పనులను లాంఛనంగా ప్రారంభించారు. సీసీ రోడ్ల నాణ్యతను పరిశీలిస్తున్న మాజీ కౌన్సిలర్ నడి కూడ సరిత యాదగిరి యాదవ్ మరియు కాలనీవాసులు రోమియో రమేష్, శేఖర్, రమేష్, శ్రీనివాస్, కాంట్రాక్టర్ రాఘవేందర్ తదితరులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## జెట్టి యాదమ్మ మృతిపై బీజేపీ నేత అందే బాబయ్య ప్రగాఢ సంతాపం



బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య, కొందుర్గ్ మండల కేంద్రంలో ఆకస్మికంగా మరణించిన జెట్టి యాదమ్మ భౌతికకాయాన్ని పరామర్శించారు. ఆమెకు భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడంతోపాటు, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జెట్టి యాదమ్మ మృతిపట్ల బీజేపీ పార్టీ తరఫున తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని మరియు కుటుంబానికి దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఈసరి సత్యం, ప్రశాంత్ మోడ్సు మధు కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

## పేదలకు సహాయం చేయడమే మా లక్ష్యం

**- షాద్‌నగర్ యూత్ కరేజ్ సేవా కార్యక్రమాలు**

పేదలకు భోజనం మరియు అవసరమైన నిత్యవసరాలను అందించడం తమ ప్రధాన లక్ష్యమని షాద్‌నగర్ యూత్ కరేజ్ సభ్యులు తెలిపారు. ఆదిల్ ఆధ్వర్యంలో ఈ సంస్థ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఆదిల్ మాట్లాడుతూ…"పేదవాళ్లకు సహాయపడాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించాం. సామాజిక బాధ్యతగా ఈ సేవలు చేస్తున్నాం. మాకు మద్దతు తెలుపుతున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి ప్రోత్సాహంతో ఇంకా ఎన్నో సేవలు చేయాలని సంకల్పించాం" అని పేర్కొన్నారు. ప్రస్తుతం పేద కుటుంబాలకు తినే వస్తువులు, నిత్యావసరాలను అందిస్తూ అండగా నిలుస్తున్నామని, భవిష్యత్తులో విద్య, వైద్య రంగాల్లోనూ సేవలు విస్తరించాలని యోజన వేసుకున్నామని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని, షాద్‌నగర్ యూత్ కరేజ్ ఈ దిశగా ముందడుగు వేస్తోందని ఆదిల్ అన్నారు.



# గవర్నర్‌ను కలిసిన కాంగ్రెస్ బీసీ నేతలు..

**● మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో ● ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు "షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్" ధన్యవాదాలు**



**హైదరాబాద్:** కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం (మార్చి 18న) శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు (మంగళవారం) వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు–2025', 'తెలంగాణ బీసీ (స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు) బిల్లు–2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటులో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటుంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు ఉభయ సభలు 2/3 మెజారిటీతో ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్–9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది..

## శంకర్పల్లి మండల కురుమ సంఘం నూతన అధ్యక్షునిగా బండమీది వెంకటయ్య ఎన్నిక



**తెలుగు వెలుగు మే 3:** శనివారం శంకర్ పల్లి మండలంలోని మొకిలా లో జరిగిన రాష్ట్ర కరుమ సంఘం ఉపాధ్యక్షుడు కిష్టగోని సదానందం ఆధ్వర్యంలో శంకరపల్లి మండలం నూతన కమిటీ ఎన్నుకొన్నారు. శంకర్ పల్లి మండల కురుమ సంగం అధ్యక్షులుగా మోకిలా గ్రామానికి చెందిన బండమీది వెంకటయ్య ఏకగ్రీవము ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కురుమలు ఐక్యంగా ఉండి ఏక తాటికి రావాలని అన్నారు తమ హక్కులు గురించి అందరూ పోరాటం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రాపోలు నరసింహులు బిజెపి మండల అధ్యక్షుడు భయానంద్ మోకిల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యం మాజీ ఎంపీపీ నర్సింలు వైస్ ఎంపీపీ వెంకటేష్ పిల్లిగుండ్ల ఉప సర్పంచ్ ఐలయ్య కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మైపాల్ చెందిప మాజిసర్పంచ్ శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒగ్గు మల్లేష్ జొన్నవాడ మాజి సర్పంచ్ ఐలయ్య మాసన్న గూడ మాజి సర్పంచ్ సత్తయ్యతదితరులు పాల్గొన్నారు

## వేచరేణి గ్రామంలోని ఎల్ల దాసు నగర్ లో జరిగిన సంఘటన దురదృష్టకరం ఇట్టి సంఘటనను భారతీయ జనతా పార్టీ నుండి తీవ్రంగా ఖండిస్తున్నాం...

బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ గారు మాట్లాడుతూ ఈ సంఘటనను హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఒక వ్యక్తి హనుమాన్ విగ్రహాన్ని మరియు ఇతర హిందూ దేవత విగ్రహాలను కాళ్లతో తన్ని ధ్వంసం చేసి అవమానపరచడంతో స్థానిక ప్రజలు మరియు అక్కడ ఉన్నటువంటి హనుమాన్ భక్తులు దండించడం జరిగింది సదరు సంఘటనతో భారతీయ జనతా పార్టీకి ఎలాంటి సంబంధం లేదు అని ఈ సంఘటనను ఆసరాగా తీసుకొని ఈ ప్రాంతంలో బిజెపి పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు రాజకీయ దురుద్దేశంతో రాజకీయాలు చేస్తున్నాయని హిందువులలో ఐకమత్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తూ దళిత సామాజిక వర్గాలను బిజెపికి దూరం చేసే కుట్ర అని బిజెపి దళిత బడుగు బలహీన వర్గాల పార్టీ అని నిరుపేద అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతుందని దళితున్ని రాష్ట్రపతి చేసిందని బిజెపి పార్టీ కులాలను ప్రోత్సహించదని అన్నారు ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్, కేవీఎల్ఎన్ రెడ్డి, ఆరుట్ల దశమంతరెడ్డి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య భువనగిరి పార్లమెంటు కన్వీనర్ కొంతం శ్రీనివాస్ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కాటం సురేందర్ సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కుర్రారం బాలనరసయ్య బంగారు మహేష్ తోకల ఉమారాణి దండ్యాల లక్ష్మారెడ్డి బూర్గోజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**● దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం**

**● దేవాలయ అభివృద్ధికి 2000 విరాళం అందజేసిన గన్నోజు తిరుపతయ్య చారి**





రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణానికి చెందిన తిరుపతయ్య చారి, అనసూయ దంపతులు తమ కుమారుడు గన్నోజు వర్షిత్ జన్మదిన సందర్భంగా దేవాలయ అభివృద్ధికి 2 వేల రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, అన్నారం రఘు గౌడ్, జి.వసంతరావు, చేగురి రాఘవేందర్ గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, మంచిరేవుల అశోక్ శంకర్ గౌడ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు





**అమీర్పేట్ (తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) మే 3 :** అమీర్ పేట డివిజన్ లోని ఎస్సార్ నగర్ లో గల శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. ఆలయ 30 వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఆలయంలో నిర్వహించిన పూజలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. పూజల అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఆలయ చైర్మన్ బొడ్డు కుమార్, ఈ వో నరేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ, గుడిగె శ్రీనివాస్ యాదవ్, హరిసింగ్ పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**● జనగణన ,కులగణనతో వెనుకబడిన అన్ని వర్గాల వారికి న్యాయం**

**● జనగణన దేశ అభివృద్ధికి మార్గదర్శిని, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనం... ● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి:** మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ జనగణన తో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఈరోజు హఫీజ్ పేట్ డివిజన్, మైత్రీ నగర్ కమాన్ వద్ద డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జితేందర్ ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ చిత్రపటానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులతో కలిసి పాలభిషేకం చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారు తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు, జనగణన మరియు కులగణన సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ముఖ్యమైన విషయమని, 1872 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని, చివరిగా 2011 లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు, ఈ వివరాలు సేకరించడం ద్వారావెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, రిజర్వేషన్ల విధానం, వనరుల పంపిణీ, విద్యా ,ఉద్యోగం మరియు ఎన్నో ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నారు, కులాల వాస్తవ జనాభా, ఆర్థిక పరిస్థితి, వారు ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసుకుని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చన్నారు, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువని, జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శిని అని అలాగే, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని అన్నారు, మనందరం ఇందులో భాగస్వాములవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు నాగులు గౌడ్, బుచ్చిరెడ్డి, రమణయ్య, రామరాజు, అజిత్ కుమార్,మనోహర్, గణేష్ ముదిరాజ్ ,శివారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పట్టాభిరామ్ రాజేష్ గౌడ్, వరప్రసాద్, ప్రభాకర్, శివరాజ్ ,శ్రీనివాస్ ,రాము సత్యనారాయణ రాజు, శ్రీనివాస్ యాదవ్,భాష శివ, అభిషేక్,నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు



# సమస్యలు పరిష్కరించకుంటే పోరాటమే మా బాట.

**• జర్నలిస్టులకు మేలు జరిగేది టీయూడబ్ల్యూజే తోనే • పనిచేసే ప్రతి జర్నలిస్ట్ కు అక్రిడేషన్..**

**• రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ**



**తెలంగాణ తెలుగు తెలుగు ప్రతినిధి హైదరాబాద్:** రాష్ట్రంలోనే అతి పెద్ద జర్నలిస్టుల సంఘంగా టీయూడబ్ల్యూజే నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే-ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు. జర్నలిస్టుల పక్షపాతిగా నిలబడి,వారి సంక్షేమం కోసం నిస్వార్థంగా పోరాడే శక్తి కేవలం తమ సంఘానికే ఉందని, గత 65 యేండ్ల నుండి జర్నలిస్టులకు మేలు చేస్తుండడం వల్లే ఈ సంఘాన్ని విశ్వసిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే-ఐజేయు మొదటి కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు ఎండి సలీమ్ పాషా అధ్యక్షతన ఎల్ బీ నగర్ లో శనివారం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తో కలిసి విరహత్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విరహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లాలో యూనియన్ బలోపేతంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలన్నీ ఉమ్మడి రాష్ట్రంలో తమ సంఘం సాధించినవేనని, గత పదేళ్ల కాలంలో జర్నలిస్టులకు ఆశించిన ప్రయోజనాలేమి లేవని విరాహత్ విచారం వ్యక్తం చేశారు. ఓ వైపు మీడియా సంస్థలకు బాసటగా నిలిచి, మీడియా స్వేచ్ఛను పరిరక్షిస్తూనే, మరోవైపు జర్నలిస్టుల గొంతుకగా నిలబడి, వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. నాటి నుండి నేటి వరకు తమ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయలేదని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకలేదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడుతుందన్నారు. నేడు ప్రజల్లో మీడియా పట్ల విశ్వాసం సన్నగిల్లిపోవడానికి కారణాలను విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిపై తమ సంఘం ప్రత్యేక దృష్టి సారించినట్లు విరాహత్ స్పష్టం చేశారు. పవిత్రమైన జర్నలిజం వృత్తిని అవిత్రం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.అక్రిడేషన్ కార్డులు మరోసారి పొడిగింపు ఉండదని, జూన్ నెలలో ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు.కోర్టు కేసుల వల్ల కొంత సమయం పట్టిందని కమిటీ వేసి ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చినట్లు త్వరలో జిల్లా, రాష్ట్ర స్థాయి అక్రిడేషన్ కమిటీలు వేయనున్నట్లు విరహత్ అలీ పేర్కొన్నారు.యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజాన్ని తమ సంఘం ప్రోత్సహిస్తుందని చెప్పారు. తమ సంఘానికి ఉన్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర, హక్కుల సాధనతోనే రాష్ట్రంలో వేలాది జర్నలిస్టుల విశ్వాసాన్ని, అదరాభిమానాల్ని చూరగొంటున్నట్లు ఆయన తెలిపారు..సమస్యల పరిష్కారం కోసం త్వరలో జిల్లా ఇంచార్జ్ మంత్రి,అధికార,ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా మాట్లాడుతూ జిల్లాలో గత పదేళ్లుగా 5 లక్షల ప్రత్యేక భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జర్నలిస్టులకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి దశల వారిగా ఉద్యమిస్తాం అన్నారు.ఈ సందర్భంగా విరహత్ అలీ చేతులమీదుగా 5 లక్షల భీమా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలో ఎల్ బి నగర్ లో జర్నలిస్టులకు మాస్టర్ హెల్త్ చెకప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు.ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీశైలం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాధ కిషన్,మాజీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్,భాస్కర్,దుపమ్ ప్రసాద్,శశి పాల్,మధు కుమార్,షకీల్,ప్రణయ్ ముదిరాజ్, సత్యనారాయణ, నరసింహా రావు,సురేందర్,సుభాష్ రెడ్డి,శేఖర్,ఆంజనేయులు,కృష్ణ,కరుణాకర్, పాండు యాదవ్,దర్శనం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూళ్లలో 5 నుంచి ఇంటర్ ప్రవేశాలు

**తెలుగు వెలుగు మే 3:** శంకర్‌పల్లిలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో చేరేందుకు ఈ నెల 5వ తేదీ నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ శోభారాణి. తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో మొత్తం4(ఎంపీసీ, బైపిసి, సిఇసి, ఎంఇసి) గ్రూపులు కలవు. ప్రతి గ్రూప్ లో 40 సీట్లచొప్పునమొత్తం160 సీట్లుకలవు. పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అందరూ అప్లై చేసుకోవడానికి అర్హులు. ఎస్ఎస్ సిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేయటం జరుగుతుంది. ఎంపికైన విద్యార్థుల జాబితాను 26న వెబ్‌సైట్‌లో ఉంచుతామని, 27 నుంచి 31వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని, జూన్ 2వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. విద్యార్థులు http://183.82.97.97/mstg ద్వారా ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.గమనిక: ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో కూడా సీట్లు కలవు. ఆసక్తి గల విద్యార్థులు అందరూ జాయిన్ కాగలరు.

## సప్తగిరి కాలనీలో ఘనంగా సీతారాముల కళ్యాణ ఉత్సవం...

**- శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించిన నాయినేని శ్రీలత చంద్రకాంతరావు దంపతులు..**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ లో గల సప్తగిరి కాలనీలో ఉన్న శ్రీ సీత రామాలయం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాంతరావు, శ్రీలత దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కొనసాగింది.

# గడ్డం శ్రీనివాస్ యాదవ్ ను ఘనంగా సన్మానించిన భేరి రామచంద్ర యాదవ్

బిల్డర్ ప్రసాద్ యాదవ్, అందేలా కుమార్ యాదవ్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్గా గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ రెజ్లింగ్ క్రీడాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ఫతేమైదాన్ క్లబ్ లో గడ్డం శ్రీనివాస్ యాదవ్ ను అసోసియేషన్ నాయకులు అసోసియేషన్ చైర్మెన్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగాసన్మానించారు. అనంతరం గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగాల్లో రెజ్లింగ్ క్రీడాకారుల కోటాను నిషేదించారని... దానిని పునరుద్ధరించాలని కోరారు. రెజరర్లు శరీరకాంగ దృఢంగా ఉంటారని... పోలీస్ ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. అలాగే రెజరర్లు పోటీలలో పాల్గొనడం వల్ల చదువుల్లో వెనుకబడుతున్నారని... అటెండెన్స్ లేని కారణంగా వారిని ఎగ్జామ్స్ రాయించడానికి కూడా అనుమతించడం లేదని తెలిపారు. వారికి అటెండెన్స్ లో మినహాయింపు ఇవ్వాలని... అలాగే యువ రెజరర్లకు ఉన్నత చదువులు చదవడానికి తన వంతు సహకారం అందిస్తామని గడ్డం శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ గడ్డం శ్రీనివాస్ యాదవ్ గారు చాలా మంచి నాయకత్వం లక్షణాలున్న మనిషన్నారు. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్గా నియమాతులైనందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంచి పోరాటపటిమ గల వ్యక్తిని ఎన్నుకున్నారని ఆయన రెజ్లింగ్ క్రీడాకారుల పట్ల అంకితభావంతో పనిచేసి వారికి తగిన విధంగా కృషి చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులను ప్రోత్సహించాలి కుస్తీ పోటీ ఆసక్తి గల యువతి యువకులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి వారికి కోచింగ్ సమయంలో దాదాపు నెలకు వేలు ఖర్చు వస్తుంది ప్రభుత్వం పూర్తిగా మద్దతు తెలిపాలి కుస్తీ పోటీ క్రీడాకారులకు ప్రభుత్వం విద్యా ఉద్యోగ లో అవకాశాలు కల్పించాలి అని అన్నారు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి లెవెల్లో ఈ క్రీడాన్ని ప్రభుత్వాలు ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి సంతోష్ యాదవ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శైలేంద్ర సింగ్, వైస్ ప్రెసిడెంట్ కిరణ్ యాదవ్,వైస్ చైర్మన్ షేక్ సలాం బిన్ అబ్దుల్లా, జనరల్ సెక్రటరీ నజీర్ కుల్లాకి, ట్రెజరర్ ఖాలెద్ బామస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ్మద్ అస్లాం జాయింట్ సెక్రటరీ లింగం తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే చెప్పిన డోంట్ కేర్..!?

**• దేవశ్రీ స్టీల్ పరిశ్రమ ముందు ఆందోళన**

**• నీటి ట్యాంకర్లను అనుమతించాలని డిమాండ్ పరేషాన్‌లో పడ్డదేవశ్రీ యాజమాన్యం • బిఆర్ఎస్ నాయకుల ట్యాంకర్లు తప్ప.. ప్రజల ట్యాంకర్లకు అనుమతి నిరాకరణ..? • ఇదేం పద్ధతి అంటూ పరిశ్రమ వర్గాలను నిలదీసిన స్థానిక నాయకులు**



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులోని ఎలికట్ట దేవ శ్రీ స్టీల్ పరిశ్రమ ముందు ఎలికట్ట గ్రామస్తులు మెరుపు ధర్నాకు పూనుకున్నారు. పరిశ్రమకు సంబంధించి స్థానికుల నీటి ట్యాంకర్ల విషయంలో వివాదం తలెత్తి ఆందోళనకు దారితీసింది. దీంతో తమ ట్యాంకర్లు తీసుకోవడం లేదని కేవలం ఓ వర్గానికి చెందిన రాజకీయ పార్టీ నాయకుల ట్యాంకర్లను మాత్రమే అనుమతిస్తున్నారని దీనివల్ల తమకు అన్యాయం జరుగుతుందని స్థానికులు ఇతర పార్టీ నాయకులు పరిశ్రమ ముందు బైఠాయించారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు కావలి శ్రీశైలం మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య భవాని మాత ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ దినేష్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు నారం శ్రీపాదరెడ్డి చింతకింది వెంకటేష్ గౌడ్ బైరమోని మల్లేష్ అంబటి శేఖర్ నాయకులు ఆర్ల యాదయ్య యాదవ్ వెంకట్ రెడ్డి యూసుఫ్ కృపాదరెడ్డి శశికాంత్ రెడ్డి బోనయ్య ఆర్ల కుమార్ ఆర్ల మహేష్ బద్దుల నరసింహులు చిప్ప రమేష్ కటికే రమేష్ మాదే పురం చెన్నయ్య పుట్టపాటి శంకర్ గుండాలరమేష్ బైరమోని కరుణాకర్ జంగం జంగం ప్రసాద్ జంగం మణికంఠ బి కృష్ణయ్య సీమ కుమార్ గున్న లోకేష్ యాదవ్ మాదే పురం అశోక్ ముత్యాల మల్లేష్ తదితరులు ఆందోళనలో బైఠాయించి యాజమాన్యం నిరంకుశ వైఖరి పట్ల నిలదీశారు. **అసలు ఏం జరిగిందంటే..,?** ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామ శివారులోని దేవశ్రీ స్టీల్ పరిశ్రమకు నీటి సరఫరా విషయమై గ్రామంలో రెండు గ్రూపులుగా తగాదా ఏర్పడింది. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ నాయకులకు సంబంధించిన వాటర్ ట్యాంకర్లను పరిశ్రమ అనుమతించడం ఇతరుల వాహనాలను అనుభవించకపోవడం పట్ల ఇతర పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ వ్యవహారంపై పరిశ్రమ యాజమాన్యాన్ని తమ వాహనాలను కూడా అనుమతించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే పరిశ్రమ యాజమాన్యం నుండి ఇలాంటి స్పందన లేకపోవడంతో శనివారం స్థానికులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పరిశ్రమ ముందు ఆందోళనకు దిగారు. గ్రామంలో ఒకే వర్గానికి సంబంధించిన ట్యాంకర్లను పరిశ్రమలో అనుమతించడం మిగతా వారి ట్యాంకర్లను ఎందుకు అనుమతించడం లేదని వారు నిలదీశారు. మాజీ ఎంపిటిసి సభ్యులు కావలి శ్రీశైలం మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య భవాని మాత ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ దినేష్ రెడ్డి మాజీవాడు సభ్యులు నారం శ్రీపాదరెడ్డి తదితరులు మీడియాతో మాట్లాడుతూ.. ఇదేం పద్ధతి అని నిలదీశారు. అయితే ఈ వ్యవహారంపై స్థానిక ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ కూడా ప్రజలకు అందరికీ అవకాశం కల్పించాలని పార్టీలకు రాజకీయాలకు అతీతంగా స్థానిక పరిశ్రమ ఉపాధి అవకాశాలు కల్పించాలని చెప్పినా కూడా పరిశ్రమ యాజమాన్యం పట్టించుకోలేదని వారు మీడియా ముందు ఆరోపించారు. ఎమ్మెల్యే శంకర్ చెప్పినా కూడా పరిశ్రమ యాజమాన్యం డోంట్ కేర్ అన్నట్టు వ్యవహరిస్తుందని వారు ఆరోపిస్తున్నారు. స్థానికంగా పరిశ్రమలు నడుపుతూ పొల్యూషన్ ప్రజలకు లాభాలు ఓ వర్గం నాయకులకా అని కూడా మండిపడుతున్నారు. పరిశ్రమలో ఆర్థిక ఉపాధి విషయంలో కూడా అందరికీ సమానంగా చూడాలని అలా చూడని యెడల పరిశ్రమను ఇక్కడ నిర్వహించకుండా ఎత్తివేయాలని స్థానికులకు అవకాశం ఇవ్వని పరిశ్రమ ఇక్కడ ఎందుకని స్థానికులు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. **ఇరుక్కుపోయిన దేవ శ్రీ యజమాన్యం..** ఇదిలా ఉండగా నీటి ట్యాంకర్ల విషయంలో దేవ శ్రీ యాజమాన్యం ఇబ్బందులను ఎదుర్కొంటుంది. గతంలో ఏకపక్షంగా కొంతమంది బిఆర్ఎస్ నాయకులకు సంబంధించి వారి వాహనాలకు నీటి సరఫరా కోసం అనుమతి కల్పించగా మిగతా వారి ట్యాంకర్లను పట్టించుకోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో గ్రామంలో ఆ పార్టీ నాయకులతో పాటు ప్రజలు కూడా చాలామంది అవకాశం కల్పించాలని స్వచ్ఛందంగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం వివాదాస్పదమైంది. సమాన అవకాశాలు కల్పించకుండా ఇలా ఏకపక్షంగా గత పది సంవత్సరాలుగా కొంతమందికి పెద్దపీట వేయడం పట్ల కంపెనీ యాజమాన్యం కూడా వివాదాల్లోకి వచ్చింది. అనవసరంగా టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఏర్పడిన విభేదాల వల్ల తమకు ఇబ్బంది కలుగుతుందని కంపెనీ వర్గాలు లబోదిబోమంటున్నాయి. అయితే కంపెనీ యాజమాన్యం కూడా ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని గ్రామస్తులు పలువురు చెబుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానికుల మద్దతు దొరకడంతో పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది





## నామా పర్యటనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి

**తెలుగు వెలుగు ప్రతినిధి (అశ్వారావుపేట):** ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావుతో కలిసి అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ తొలి మాజీ ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండలంలో శనివారం పర్యటించారు. ముందుగా అబ్బుగూడెం గ్రామంలో పైడిమల్ల శ్రీనివాస్ రెడ్డి కుమారుడు సాయి వివాహం ఇటీవలే జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మర్రిగూడెం గ్రామంలో వీరబోయిన వెంకటేశ్వర్లు నాన్న ఉద్దండుడు ఇటీవలే మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు, అనంతరం బుచన్నగూడెం గ్రామంలో పలగాని పుల్లయ్య మనవడు ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందగా దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పిటిసి సున్నం నాగమణి, వగ్గెల పూజ, ములకలపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మొరంపూడి అప్పారావు, కొత్తూరు వెంకటేశ్వరరావు, నర్సారెడ్డి, కృష్ణ, మోహన్ రావు, ప్రసాద్, చెన్నారెడ్డి, పానుగంటి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన హోంగార్డ్

**- రామచంద్రంకి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు**

**రాయికల్ మే 03:** రాయికల్ మండల కేంద్రంలో పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 34 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామచంద్రం ను ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు గారు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అన్నారు .సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వేణు పాల్గొన్నారు.

## నగరంలో శాంతిభద్రతలను విఘాతం కలిగిస్తే తాటతీస్తాం..

- **హత్యయత్నం కేసులో నిందితుల అరెస్ట్**
- **చట్ట వ్యతిరేక కార్యకలాపాల పాల్పడితే సహించం : ఏసీపీ ఏం.రమేశ్**

**గోదావరిఖని: మే 03:** గోదావరిఖని 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి ప్రశాంత్ నగర్ లో చీమల తిరుపతి పై దాడి కేసులో నిందితుల అరెస్ట్ వివరాలను గోదావరిఖని ఏసీపీ ఏం. రమేశ్ శనివారం వివరాలు వెల్లడించారు. శుక్రవారం ప్రశాంత్ నగర్ లో చీమల తిరుపతి అనే వ్యక్తి పై దాడికి పాల్పడి పారిపోగా శనివారం నిందితులను గోదావరి నది వద్ద గల సమ్మక్క సారాలమ్మ గద్దెల వద్ద రాజశేఖర్, రాకేశ్ లను అదుపులోకి తీసుకోని అరెస్ట్ చేసామని వెల్లడించారు. 2021లో ప్రశాంత్ నగర్ కు చెందిన బండారి మొగిలి హత్య కేసులో నిందితులుగా జైలుకు వెళ్లి బెయిల్ పై విడుదల అయ్యారు. ఈ కేసు ట్రయల్ కు వస్తోంది. దీంతో ప్రధాన నిందితుడి తిరుపతి వద్దకు వెళ్లి కేసు రాజీ పడదామని రాజశేఖర్, రాకేశ్ లను అడగగా కేసు కొట్టుదుపోతుందని, కేసు రాజీ అవసరం లేదని తిరుపతి రాజీకి ఒప్పుకోలేదు. ఈ విషయంలో ముగ్గురి మధ్య విభేదాలు ఏర్పడి, తిరుపతి ని హత్య చేస్తే గతం లోని హత్య కేసు నుండి తప్పించు కోవచ్చు అనే ఆలోచనతో ఈ క్రమంలో శుక్రవారం తిరుపతి నడుపుతున్న ఎస్ఎం ఆన్లైన్ సెంటర్ వద్ద కు వచ్చి తిరుపతిపై కత్తులతో దాడి చేశారని ఏసిపి మడత రమేష్ తెలిపారు. నిందితులు దాడికి ఉపయోగించిన కత్తులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజా జీవనానికి, ప్రశాంతమైన వాతావరణం కు భంగం కలిగే విధంగా గొడవలు చేయడం, దాడులు, దౌర్జన్యాలు, రౌడీయిజాన్ని సహించేది లేదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ లు ఇంద్రసేనారెడ్డి, రవీందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల్లో క్రమశిక్షణకు విబిఎస్ సమ్మర్ క్యాంపు ఎంతగానో ఉపయోగ పడుతుంది: ఊట్ల చంద్ర రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్లోని ఫిలడెల్ఫియా ప్రార్థన మందిరంలో పది రోజులపాటు వి.బి.ఎస్ , సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన ర్యాలీలో పాపిరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి పాల్గొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, మంచి క్రమశిక్షణ, మంచి అలవాట్లు, దేవుని యందు భక్తి, తల్లిదండ్రులకు విధేయత, సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చేటువంటి విద్యార్థులుగా మంచి క్రమం నేర్చుకోవడానికి విబిఎస్ ఎంతగానో ఉపయోగపడుతుందని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘకాపరి పాస్టర్ సల్మాన్ , నాయకులు తెట్టెబావి ఆనంద్, సంఘపెద్దలు ఇజ్రాయిల్, రాజ్ కుమార్, బాలకృష్ణారెడ్డి, ప్రసంగి, ప్రేమయ్య, దయాకర్, కోర్నేలు, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **వేసవిలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**తెలుగు వెలుగు ప్రతినిధి (అశ్వారావుపేట):** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నేపథ్యంలో వడ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలలను వివరించారు. ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మద్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రిరక్స్ తీసుకోవద్దని, చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్వి చక్రవాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చన్నారు. చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని, అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నల్లమిల్లి





**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పది నెలల్లోనే దాదాపు రూ.మూడు లక్షల కోట్ల రూపాయల ప్రయోజనం రాష్ట్రానికి చేకూరిందని స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశంలో ఏ కేంద్ర ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున ఏపీకి నిధులు ఇవ్వలేదన్నది నిర్వివాదాంశమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.శనివారం అనపర్తి నియోజకవర్గం రంగంపేట మండలం సింగంపల్లి లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లు, నల్లమిల్లిలో రూ. 11 లక్షలు, మర్రిపూడిలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు.అదే విధంగా నల్లమిల్లి లో రూ.18 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు,సింగంపల్లి లో రూ.21 లక్షలతో నిర్మించిన రెండు సిసి రోడ్లు, సింగంపల్లిలో రూ.21 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు సిసి రోడ్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానంతో ప్రజలకు మేలు చేయాలి సుపరిపాలన అందించాలనే దిశగా అడుగులు వేయడం జరుగుతుందని తెలిపారు.గత విధ్వంసక పాలన మైమరిపిస్తూ సమగ్ర పరిపాలన,సమగ్ర అభివృద్ధి అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆళ్ళ గోవిందు, సత్తి దేవదాన రెడ్డి,రావాడ నాగు,పలువురు ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి: పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ముఖ్యమంత్రి సహాయ నిధి అభాగ్యులకు అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు.కల్యాణ లక్ష్మి' షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 71 మంది లబ్ధిదారులకు డెబ్బై ఒక లక్ష ఎనిమిది వేల రెండు వందల ముప్పై ఆరు రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు ఆరెకపూడి గాంధీ శనివారం అందజేశారు.కూకట్పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ , కూకట్పల్లి (పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురు కల్యాణ కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి, నాయకులు సంజీవ రెడ్డి, ప్రసాద్,దొడ్ల రామకృష్ణ గౌడ్, శ్రీధర్ రెడ్డి, అష్రాఫ్, బాలనర్సయ్య, అక్కిరెడ్డి, నిఖిల్ మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు వస్తుంది...

- **అధిక శాతం ఉన్న బీసీలకు పూర్తి న్యాయం చేకూరె అవకాశం ఉంది: జనసేన నాయకుడు ప్రేమ కుమార్**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం లేదంటే కులగణన పై తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక ఘట్టం అని కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు.మోదీ ప్రభుత్వ చారిత్రాత్మక కుల గణన నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జనగణలో భాగంగా కుల గణన నిర్ణయంసమాజంలో అత్యధిక శాతం జనాభా ఉన్న ప్రత్యేకించి బీసీలకు సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి, దేశ సామాజిక బలాన్ని బలోపేతం చేసే దిశగా గొప్ప ముందడుగు అని అన్నారు.చరిత్రలో చివరిసారిగా కుల గణన 1931లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించింది. అప్పటి నుండి, షెడ్యూల్డ్ కులాలు, గిరిజనాల గణన తప్ప, ఇతర కులాలపై అధికారిక గణన జరగలేదు. వాస్తవిక డేటా లేకపోవడం వల్ల అనేక దశాబ్దాలుగా ఓ బి సి లు సహా అనేక వర్గాలకు సరైన విధానాలు రూపొందించడంలో అంతరాయం ఏర్పడింది. 94 ఏళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం పారదర్శక పాలనకు, నిదర్శనం.కుల గణనపై కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాల ద్వంద్వ వైఖరిని ప్రజలకు తెలియజేయడం అవసరం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ తరచుగా కుల గణనను రాజకీయ నినాదంగా వాడింది. అధికారంలో ఉన్నప్పుడు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి కుల గణన చేపట్టడంలో విఫలమైంది. 2010లో యూపీఏ హయాంలో కేవలం సర్వే మాత్రమే నిర్వహించి, సేకరించిన డేటాను పూర్తిగా విడుదల చేయలేదు. పారదర్శకత లేకుండా వ్యవహరించారు. ఎన్డీఏ ప్రభుత్వ దృష్టికోణం స్పష్టంగా ఉంది వాస్తవిక డేటా ఆధారంగా సంక్షేమ పథకాలు రూపొందించాలి అన్నారు. సామాజిక న్యాయం కల్పించాల నీ కుల గణన ద్వారా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా విధానాలు రూపొందించేందుకు అవకాశం ఉంటుం ధన్నారు. అవసరమైన వర్గాలకు న్యాయమైన ప్రాతినిధ్యం, వనరుల పంపిణీ జరుగుతుందనీ కాంగ్రెస్ పార్టీ చేసినట్టు అయోమయం విభజన కలిగించే ప్రయత్నాలు బీజేపీ చేయదన్నారు. ఐక్యత, పారదర్శకత, అందరికీ అభివృద్ధే మా లక్ష్యం అని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10% రిజర్వేషన్ అమలు చేసి, సామాజిక సమరసతను కాపాడిన ఘనత మోదీ ప్రభుత్వదే అని అన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న కుల గణన నిర్ణయం చారిత్రాత్మకమైనది, ధైర్యమైనది ఇది వెనుకబడిన వర్గాలను శక్తివంతం చేస్తుందనీ దేశ సామాజిక, ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తుంద నీ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వార్థం, నిర్లక్ష్యాన్ని ప్రజలకు బహిర్గతం చేస్తుందనీ అన్ని రాజకీయ పార్టీలూ దేశ నిర్మాణ దృక్పథంతో ఈ నిర్ణయానికి మద్దతివ్వాలని కోరారు.

## అనపర్తి ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన పద్మశ్రీ

**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** నియోజకవర్గ కేంద్రం అనపర్తి ఏరియా ఆసుపత్రి వంద పడకల భవనం త్వరలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మశ్రీ తెలిపారు.శనివారం పద్మశ్రీ అనపర్తి ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఆసుపత్రిలో వైద్య సహాయం పొందుతున్న పలువురు రోగులను వైద్య సేవలు సరిగ్గా అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకుని సిబ్బందికి పద్మశ్రీ పలు సూచనలు చేశారు. నాబార్డ్ నిధులతో నిర్మిస్తున్న నూతన భవనం ఆమె పరిశీలించారు. త్వరితగతిన ఆసుపత్రి నూతన భవనం నిర్మాణ పూర్తి చేయాలని ఇంజనీర్ సిబ్బందిని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి ఏరియా సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ తరుణ్, ఎన్ఎస్ సరోజిని,ఏవో మాణిక్యాంబ,ఇతర వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.





# నాలా కబ్జా, అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

- వ్యవసాయ భూముల్లో ప్లాట్లు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 3 తెలుగు వెలుగు :**అధికారుల పర్యవేక్షణ లోపంతో నాలాలు కబ్జకు గురవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన ఇరిగేషన్ అధికారులు నోటీసులు జారీ చేసి అందినకాడికి దండుకొని పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం సిద్ధలూరు గ్రామంలో అరక ఇన్ఫరా ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం సర్వేనెంబర్ 148,162,208 గల సర్వే నంబర్ లో సుమారు 22.35 ఎకరాల భూమిలో వెంచర్ కొనసాగిస్తున్నారు. ఇదే భూమిలో భూమిలో నీళ్లు వెళ్లే కాలువ ఉంది. అధికారుల అండదండలతో ఆ కాలువను మూసివేసి ఆ కాల్వ పైనే రోడ్లు వేస్తూ అక్రమ వెంచర్ నిర్మిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.చుట్టుపక్కల రైతులకు దారి వదలకుండా ఫ్రీ కాస్ట్ వేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. అదేవిధంగా యదేచ్చగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వికారాబాద్ నుంచి శంకర్పల్లి చేవెళ్ల రహదారి పక్కన ఉన్న వ్యవసాయ భూమి నుంచి నాలా వెళ్తుంది అదే నాలాను కొంతమంది రియాల్టర్లు ఆ నాలాను మూసివేసి నాలాపై రోడ్లు వేసి అక్రమ వెంచర్ కొనసాగిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. రోడ్డు పక్కల ఉన్న అక్రమ వెంచర్ కొనసాగుతున్న అదే రహదారిపై ప్రతినిత్యం మండల రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు రెవిన్యూ సిబ్బంది నిత్యం వెళుతూ ఉంటారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజులుగా ఈ వెంచర్ తతంగం జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం పట్ల పలు విమర్శలకు తావిస్తోంది. నాలాలో అక్రమ వెంచర్ చేపడుతున్న వ్యక్తి తనకు అధికారులు అండదండలు ఉన్నాయని చెప్పుకుంటున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. అరక ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ వెంచర్ కు ఎలాంటి అనుమతులు లేకున్నా దర్జాగా వెంచర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని గ్రామస్తులు



అంటున్నారు. రియాల్టర్లు చెప్పేది ఒకటి చేసేది మరొకటి లా ఉంది వెంచర్ కు డిటిసిపి, రేరా వంటి సంస్థల అనుమతులు తీసుకున్నామని, అన్ని అనుమతులు ఉన్నాయని వెంచర్ యజమాని చెప్తున్నారు. కూతపెట్టు దూరంలో ఉన్న జిల్లా కార్యాలయం ఉన్న సంబంధిత అధికారులకు తెలియకుండానే ఈ తతంగం నడుస్తుందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. సంబంధిత అధికారులను మేనేజ్ చేస్తే ఏమైనా చేసుకోవచ్చున్న ధీమాతో రియాల్టర్లు వ్యవహరిస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ అనుమతులు లేకుండానే రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు, పాతడం వంటి పనులు చక చకా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివిధ



స్థాయిలలో రియాల్టర్లు ముడుపులు ముట్ట జప్పుతుండడం వల్లే అన్ని పనులు చేసుకోపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**నిబంధనలకు తూట్లు...** వెంచర్ పరిస్థితి ఇలా ఉంటే వికారాబాద్ మండల పరిధిలో వ్యవసాయ భూముల్లో ఏకంగా రోళ్లు వేస్తున్నారు. సిమెంట్ పలకల తో పహారి నిర్మిస్తున్నారు. సాగు భూముల్లో రోడ్లు వేసి , పహారీలు కదుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అంతు పట్టడం లేదు. సాగు భూములను విద్వాంసం చేసే హక్కు ఎవరికీ లేదు. ఒకవేళ వెంచర్లు వేస్తే నిబంధన పాటించాలి. అధికారులు కార్యాలయాలకే పరిమితమై అడ్డదారి పనులకు ఉత్తమిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

# మున్నేరు భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించండి

- హైకోర్టు ఉత్తర్వులు జారీ
- హైకోర్టు తీర్పును గౌరవించండి
- విలేకరుల సమావేశంలో అల్లిక వెంకటేశ్వరరావు

**ఖమ్మం, మే 3 :** ఖమ్మం మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని అప్పటివరకు పనులు చేపట్టరాదని స్టే విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని మున్నేరు భూ నిర్వాసితుల ఐక్యవేదిక కన్వీనర్ అల్లిక వెంకటేశ్వరరావు తెలిపారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత రెండు దపాలుగా ఖమ్మం మున్నేరుకు పెద్ద ఎత్తున వరద నీరు వచ్చిందని, ప్రకాష్ నగర్ బ్రిడ్జి వద్ద పది అడుగుల మేర చెక్ డ్యాం కట్టడం వల్ల వరద నీరు బ్యాక్ కు ప్రవహించి అనేక నివాస గృహాల్లో కి నీరు వచ్చి చేరిందని తెలిపారు. చెక్ డ్యాం వల్ల ప్రకాష్ నగర్ కూడా కూలిపోయే ప్రమాదం ఉందని గతంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా కూడా ఫలితం లేకుండా పోయిందని, డ్యామ్ ఎత్తు తగ్గిస్తే పరివాహక ప్రాంతాలకు వరద నీరు రాదని అదేవిధంగా బ్రిడ్జి కూడా సేఫ్ గా ఉంటుందని పేర్కొన్నారు. వరద ప్రవాహం నుంచి తప్పించేందుకు ప్రభుత్వం కాంక్రీట్ వాల్ ను ప్రస్తుతం నిర్మిస్తుందని, దీనివల్ల అనేకమంది భూ నిర్వాసితుల ఇండ్లు ఇళ్ల స్థలాలు కోల్పోతున్నాయని,



బాధ్యతలకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఇల్లు కలిగి ఉన్న వారికి రెండు ఫ్లాట్లు ఇస్తామని, ఖాళీ స్థలం ఉన్నవారికి ప్లాటు ఇస్తామని అవి కూడా ఖమ్మం నగరానికి దాదాపు 6 కిలోమీటర్ల దూరంలో ఇస్తామని అధికారులు చెప్పడం సరైనది కాదన్నారు. రవాణా సౌకర్యం లేని, సుదూర ప్రాంతంలో ఖాళీ స్థలం ఇస్తామని చెప్పడం బాధితులను తీవ్ర అన్యాయానికి గురి చేయటమే అవుతుందని, ఇల్లు కోల్పోయిన వారికి రెండు ఫ్లాట్లు ఇస్తే బాధ్యతలు ఎలా ఇండ్లు కట్టుకుంటారని, కట్నం కింద కూతురికి ఇచ్చిన ఫ్లాట్లు కోల్పోతే జనసంచారం లేని సుదూర ప్రాంతాల్లో విలువ లేని స్థలాన్ని ప్లాటుగా ఇస్తామని చెప్పడం సరైనది కాదన్నారు. కాయ కష్టం చేసుకుని ఇల్లు నిర్మించుకుంటే వాటి విలువ ఎక్కువగా ఉంటుందని కానీ భూమికి విలువలేని ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని ఇస్తామని చెప్పటం వల్ల కొత్తగా మళ్లీ ఇల్లు నిర్మించుకోవాలంటే సాధ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. 90 కోట్లు ప్రభుత్వం పరిహారం కింద డబ్బు విడుదల చేసింది అని ఆ డబ్బుతో అభివృద్ధి పనులు చేస్తామని అధికారులు ప్రకటించడం బాధ్యతలకు కేవలం డబ్బు ఇవ్వకుండా ఖాళీ స్థలాలు మాత్రమే ఇస్తామని అవి కూడా ఒకరికి ఒకరకంగానూ మరో ప్రాంతంలో మరో రకంగానూ అధికారులు వ్యవహరించడం మంచిది కాదన్నారు. మున్నేరుభూ నిర్వాసితులకు న్యాయం చేయాలని హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని అందుకు హైకోర్టు వారు భూనిర్వశిలకు అండగా తీర్పు వచ్చిందని, కాంట్రాక్టర్లు తక్షణమే పనులు నిలిపివేయాలని, బాధితులకు పరిహారం చెల్లించిన అనంతమే కాంక్రీట్ పనులు చేయాలని హైకోర్టు స్టే విధించింది అని అల్లిక వెంకటేశ్వరరావు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేవరకు ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పరిహారం చెల్లించే వరకు పనులు నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రమణ, జ్యోతి, పేరమ్మ,

# దేవాదుల ప్రాజెక్టును పూర్తి స్థాయిలో పూర్తి చేస్తాం

- దేవన్నపేట శివారులోని దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ ను సందర్శించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- దేవాదుల పంపు హౌజ్ లో వివిధ అంశాలపై సాగునీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష
- రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హనుమకొండ, మే 3 :** దేవాదుల ప్రాజెక్ట్ కు సంబంధించిన అన్ని దశలను పూర్తిస్థాయిలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులో ని దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ ను రాష్ట్ర సాగునీటిపారుదల,



పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి, జనగామ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా దేవన్నపేటలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మంత్రులు దిగగా ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు పుష్పగుచ్ఛాలను అందజేశారు. దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ చేరుకున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టన్నెల్ ను పరిశీలించారు. అనంతరం దేవాదుల పంపు హౌజ్ పనుల పురోగతి, ఇతర అంశాలపై సాగునీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు.అనంతరం మీడియాతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ అన్ని దశలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగానే దేవాదుల పంప్ హౌస్ ను సందర్శించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి సాగునీరు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై సమీక్షించేందుకు జిల్లాకు వచ్చినట్లు పేర్కొన్నారు. దేవాదుల మూడు పైపు లైన్ల పంపులను ఆన్ చేసి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.



## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీపీ

**మంచిర్యాల:** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ కేంద్రం లోని రేపు 4న నిర్వహించనున్న నీట్ నిర్వహణకు మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన 04 పరీక్ష కేంద్రాలు తెలంగాణ ఆదర్శ పాఠశాల రాజీవ్ నగర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, డిగ్రీ కాలేజ్ లోని పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా , మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. మంచిర్యాల్ లో నాలుగు సెంటర్లలో నీట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. నీట్ పరీక్ష ను ప్రశాంతమైన వాతావరణం లో నిర్వహించడం లో భాగంగా సెంటర్లను విజిట్ చేయడానికి రావడం జరిగింది అన్నారు. నాలుగు సెంటర్లలో 1224 మంది స్టూడెంట్స్ ఉన్నారు వాళ్ళకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల ఏరియాలలో 163 బిఎన్ఎస్ఎస్ ప్రకారం నలుగురు కంటే ఎక్కువ మంది ఉండకుండా చూస్తాము. సెక్టార్ సూపర్డెంట్ తో మాట్లాడడం జరిగింది. లోపల ఉన్న అన్ని సిస్టమ్స్ ఇన్విజి లెటర్స్ అందరికీ కూడా ప్రత్యేకంగా ఇన్స్ట్రక్షన్స్ లను కమిటీ ద్వారా ఇస్తారు. పోలీస్ సిబ్బంది జాగ్రత్తగా బయట వారిని తనిఖీ చేసి లోపలికి పంపడం జరుగుతుంది. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్త్ పటిష్టంగా ఏర్పాటు చేస్తాము అని సీపీ తెలిపారు. విద్యార్థులు సెంటర్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లొద్దని, విద్యార్థులకు తల్లితండ్రులు పరీక్ష కేంద్రాలకు అనుమతి సమయం కన్నా ముందుగా వచ్చి పోలీస్ వారికీ సహకరించగలరు అని సూచించారు. మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఇన్స్పెక్టర్ పూరషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రవిచంద్ర నివాసంలో మున్నూరు కాపుల కీలక సమావేశం



**వరంగల్:** మున్నూరుకాపు తెలంగాణ రాష్ట్ర సంఘం కార్యవర్గ ఎన్నికలు జూన్‌లో జరగనున్నాయని అపెక్స్ కౌన్సిల్ ప్రకటించింది. ప్రస్తుతం కొనసాగుతున్న కార్యవర్గం పదవీకాలం మే 5తో ముగియనున్న నేపథ్యంలో, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో శనివారం సమావేశం జరిగింది. సమావేశానికి అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు అధ్యక్షత వహించారు. జూన్‌లో ఎన్నికలు నిర్వహించేందుకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఎన్నికల నిర్వహణ కోసం సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ, ఐఆర్ఎస్ మాజీ అధికారి మంగపతి, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ ఎర్రా నాగేంద్రబాబు సభ్యులుగా కమిషన్‌ను ఏర్పాటు చేశారు. వీరికి సహాయకులుగా న్యాయవాదులు అనిల్ లవంగాల, ఊసా రఘులను నియమించారు. అన్ని స్థాయిల్లోని సంఘ ప్రతినిధులు, కోఆర్డినేటర్లు ఎన్నికల విజయవంతం కోసం సహకరించాలని అపెక్స్ కౌన్సిల్ కోరింది.రవిచంద్రతో పాటు ప్రముఖులు సుంకరి బాలకిషన్ రావు, వీరమళ్ల ప్రకాష్, మీసాల చంద్రయ్య, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఆవుల రామారావు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో “జై మున్నూరుకాపు”, “ఐక్యత వర్ధిల్లాలి” వంటి నినాదాలు హోరెత్తాయి.

## రాష్ట్రంలో మరో సంచలనం.. మహిళ దారుణ హత్య

**రామగిరి:** ఓ మహిళను అత్యంత కిరాతకంగా హతమార్చిన భయానక ఘటన పెద్దపల్లి జిల్లా లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రామగిరి మండల పరిధిలోని కల్వచర్ల శివారులో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. గుర్తు తెలియని దండగులు హత్య అనంతరం మృతదేహాన్ని గ్రామ శివారులో పడేసి అక్కడి నుంచి పరారయ్యారు.మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు హుటాహుటిన రామగిరి పోలీసులకు సమాచారం అందజేయగా.. వారు ఘటనా స్థలానికి చేరుకుని హత్య జరిగిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అక్కడున్న ప్రాథమిక ఆధారాలను సేకరించారు. అయితే, మహిళను సిమెంట్ ఇటుకతో దుండ గులు బలంగా కొట్టి చంపినట్లుగా పోలీసులు నిర్ధారించారు. మృ తురాలు మంచిర్యాల జిల్లా ఐబీ తాండూరు మండలానికి చెందిన మహిళగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా రామగిరి పోలీసులు వెల్లడించారు.

# నేటి నుంచి అగస్త్యేశ్వరాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



**ప్రొద్దుటూరు మే 03:-** పట్టణ నడిబొడ్డున సాక్షాత్తు అగస్త్య మహామునిచే ప్రతిష్ఠితమైన అగస్త్యేశ్వరాలయంలో ఆదివారం నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని ఆలయ పాలక మండలి ఛైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక అగస్త్యేశ్వరాలయంలో శనివారం ఆయన బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం అంకురార్పణ, సోమవారం సాయంత్రం శివపార్వతుల కళ్యాణం, 6వ తేదీ సింహ వాహనం, 7వ తేదీ శేష వాహనం, 8న రావణ బ్రహ్మ వాహనం, 9న హంస వాహనం, 10న నంది, గరుడ వాహనం, 11 న గజ వాహనం, 12వ తేదీన రథోత్సవం, 13న వసంతోత్సవం, ధ్వజారోహణం, అశ్వ వాహనం, అన్నప్రసాద వితరణ, 14న పవళింపు సేవ, 15న శాంత్యుత్సవం, ప్రతి రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు పాల్గొని స్వామివారి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మల్లికార్జున శెట్టి, ఎక్స్ అఫీషియో మెంబర్ మహేశ్వర శర్మ, సభ్యులు వెంకట్రామయ్య పాల్గొన్నారు.

# ప్రజల అభ్యున్నతి" కోసమే ప్రభుత్వం పనిచేస్తుంది

● రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రామాపురం మే 03:-** ప్రజల అభ్యున్నతి" కోసమే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రామాపురం మండలం, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజల సమస్యల పరిష్కారానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అధికారులు ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు, మంత్రులు ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. దీంతో ప్రజలు ఎటువంటి సమస్యలు లేకుండా సంతోషంగా ఉన్నారని రాబోయే రోజులలో ప్రజల సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలు స్వీకరించి వాటిని అక్కడికక్కడే పరిశీలించడం జరిగింది.

# బంకు రామిరెడ్డిని ఆత్మీయంగా పలకరించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**రామాపురం మే 03:-** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రామాపురం మండలం పర్యటన సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు బంకు రామిరెడ్డిని మంత్రివర్యులు ఆయన ఇంటికి వెళ్లి ఆత్మీయంగా పలకరించి ఆయన యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. దీంతో టీడీపీ సీనియర్ నాయకులు బంకు రామిరెడ్డి పలు అంశాల గురించి మంత్రివర్యులకు వివరించారు. మంత్రివర్యులు ప్రత్యేకంగా బంకు రామిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పలకరించడంతో బంకు రామిరెడ్డి మంత్రివర్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహాభారతంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రామాపురం మే 03:-** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రామాపురం మండలంలో జరుగుతున్న మహాభారతంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ద్రౌపతి, కృష్ణుడు పాండవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రామాపురంలో జరుగుతున్న మహాభారతానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరు కావడం జరిగిందని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని మహాభారతం కమిటీ సభ్యులకు సూచించారు. ముఖ్యంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మహిళలు, వృద్ధులు, చిన్నారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి తమ మనువడు సాకేత్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రుల కలల అమరావతి పిఎం, సిఎంతోనే అద్భుతమైన రాజధాని నిర్మాణం

● తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా

● కుప్పం పరిశీలకులు



**రాయచోటి మే 03:-** గత ప్రభుత్వంలో ఎన్ని కుట్రలు చేసినా ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాన్ని ఎవరు అడ్డుకోలేరు అన్న విషయం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రుల కల నెరవేరిందని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు శనివారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..వైసిపి హయాంలో మూడు రాజధానుల పేరుతో అమరావతిని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేసి కేవలం 11 సీట్లకే పరిమితమయ్యారని తెలిపారు 54,000 కోట్లతో నిన్న ప్రారంభించిన పనులు వైసిపి నాయకులకు కనపడలేదా అని చెప్పారు గతంలో కూడా అమరావతి రాజధాని ఒక సినిమా అని వైసిపి నాయకులు ఎద్దేవాచేశారని చెప్పారు అమరావతి అభివృద్ధిని అడ్డుకున్నారు రైతులను చిత్రహింసలకు గురి చేసి వారికి అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి నడిరోడ్డుపై మహిళలు అని కూడా చూడకుండా లాఠీలతో తీవ్ర గాయాలకు గురి చేసి వారిపై కేసులు పెట్టి వారికి జైలుకు పంపి కసితీర్చుకున్నారని చెప్పారు చంద్రబాబు నాయుడు యొక్క లక్ష్యం 2047వ సంవత్సరం నాటికి మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్గా చేయాలన్నదే ఆయన యొక్క సంకల్పం అని తెలిపారు అమరావతి పునర్ నిర్మాణం తెలుగు జాతికి ఆత్మవిశ్వాసం పెంపొందించింది అని తెలిపారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజధానికి నేనున్నాను అనే మాటలపై. ప్రజల్లో హర్షాతిరేకాలు వచ్చిందన్నారు అమరావతి తో మన రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడుల హెూరువస్తుందని వచ్చే మూడేళ్లలో అమరావతి ద్వారా మన రాష్ట్రంలోని ప్రజలకు ఫలాలు అందుతాయని చెప్పారు ఒకపక్క రైతుల్లో వారిలో కనిపించిన ఆనందం దానికి సభే సాక్ష్యం అన్నారు వైసీపీ ప్రభుత్వంలో ఒక దురుద్దేశంతో అమరావతిని విధ్వంసం చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు నాయుడు తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మట్టి శ్రీనివాసులు నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు మురళి జయరాం రెడ్డి శివారెడ్డి బసిరెడ్డి భాష హైదర్ రోఫా పాల్గొన్నారు

# ప్రధాని అపద్ధాలు చెప్పారు

● రెండవ సారి శంఖు స్థాపన అవసరమా? ● డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి

**కడప టౌన్ మే 03:-** గత పది సంవత్సరాలలో అమరావతికి అన్ని రకాలుగా సంపూర్ణ మద్ధతిచ్చాం అని ప్రధాని మోడీ బహిరంగ సభలో చెప్పడం విడ్డూరం అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం కడప లో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని పలుకులు పచ్చి అబద్ధాలు అన్నారు. బొంకరా బొంకారా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నట్లుంది. పిల్లికి భిక్షం వేసినట్లు ఈ పది సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం అమరావతికి ఇచ్చింది కేవలం రు 2500 కోట్లు మాత్రమే. 2015 అక్టోబర్22న ,విజయదశమి నాడు పార్లమెంటు మట్టి, యమునా నది నీటిని తెచ్చి అట్టహాసంగా ప్రజా సమక్షం లో ప్రధాని రాజధాని అమరావతి కి శంఖు స్థాపన చేశారు. ఢిల్లీని మించిన రాజధానిని ఏర్పాటు చేస్తామన్నారు. 10 ఏళ్ల తర్వాత చూస్తే ఉద్దండ రాయుని పాలెం వద్ద వేసిన శిలాఫలకం రాయి కూడా లేదు. చెయ్యాలి చెల్లి పెళ్లి మళ్ళీ మళ్ళీ అన్నట్లు ఒక సారి శంఖు స్థాపన చేసిన దానికి రెండవ సారి శంఖు స్థాపన అవసరమా? మళ్ళీ పెళ్లికి ఇంత ఆర్భాటం, అట్టహాసం అవసరమా? అతి సర్వత్రా వర్జయేత్ అన్నారు పెద్దలు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హెూదా గురించి ,రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, కడప జిల్లా లో సెయిల్ ఆధ్వర్యం లో స్టీల్ ప్లాంట్ నిర్మాణం, దుగరాజ పట్నం ఓడ రేవు తదితర అంశాలను ప్రధాని



ప్రస్తావించక పోవడం గర్హనీయం. విభజన చట్టం లో సెక్షన్ 94 లో పేర్కొన్న విధంగా రాజధాని అమరావతి కి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ ఇవ్వాలి అని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. అమరావతి సభకు వెళ్లి వస్తూ వెలుగు సీసీ నాగరాజు రోడ్డు ప్రమాదం లో మరణించడం విచారకరం. నాగరాజు కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు, సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, డిసిసి కార్యదర్శి ఏకాదశి రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు చిన్న కుల్లా యప్ప, ప్రముఖ సంఘ సేవకులు సలావుద్దీన్, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి సంగటి చిన్న సుబ్బారెడ్డి, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫిఖ్ ఖాన్, శ్యామలమ్మ ,యూసఫ్, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, వినయ్ పాల్గొన్నారు

# నిస్వార్ధ సేవలకు గుర్తింపు ఉంటుంది:జిల్లా కలెక్టర్ పి రంజీత్ బాషా

**కర్నూలు మే 03:-** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కార్డియాలజీ విభాగపు అధిపతి డాక్టర్ చంద్రశేఖర్ అందించిన వైద్య సేవలు ఆయనను ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ను చేశాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. జి.జి,హెచ్ సూపర్ స్పెషాలిటీ కార్డియాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ను ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ గా నియమించిన సందర్భంగా శనివారం కార్డియాలజీ విభాగపు సమావేశ మందిరంలో నిర్వహించిన సన్మాన సభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ చంద్రశేఖర్ వైద్యులుగా జిల్లా ఆసుపత్రిలో పనిచేయడం అందరి మన్ననలు పొందడం వలన పదవీ విరమణ తర్వాత కూడా కార్డియాలజీ విభాగానికి అధిపతిగా కొనసాగిస్తూ ఉండడం , ఇక్కడే పనిచేస్తూ ఉండడం వలన ఆయన ఈ రోజు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి వైస్ ఛాన్సలర్ గా నియమింపబడ్డారని తెలిపారు. ఆయనను వైస్ ఛాన్స్ లర్ గా ఎన్నుకోవడం గొప్ప విషయం అని కలెక్టర్ తెలిపారు. " మనం చేసే సేవలే మనకి గుర్తింపుని తీసుకు వస్తాయని " జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి రాయలసీమ నుండి వైస్ ఛాన్స్ లర్ గా ఎన్నుకోబడ్డ మొట్ట మొదటి వ్యక్తి డాక్టర్ చంద్రశేఖర్ అని తెలిపారు. మన డాక్టర్



వైస్ ఛాన్సర్ గా నియమింపబడడం వలన కర్నూలు మెడికల్ కాలేజీ కి మరియు జిల్లా ఆసుపత్రికి మరింత మంచి జరుగుతుందని,అదనంగా సౌకర్యాలు వచ్చే అవకాశం పుష్కలంగా ఉంటాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా పర్ల లోనే ఇంటర్మీడియట్ చదివాను, ఇక్కడే మెడికల్ కాలేజీ లో చేరానని తెలిపారు. వివిధ కోర్సుల అనంతరం కార్డియాలజీ విభాగంలో దాదాపు 20 సంవత్సరాల సేవలు చేస్తూ విభాగాన్ని అభివృద్ధి చేశానని, హాస్పిటల్ సూపరిండెంట్ గా కూడా పనిచేశానని తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రజలు, నాయకుల ఆశీర్వాదంతో ఈరోజు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గా నియమింపబడ్డానని అందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నన్ను గుర్తించి నాకు ఛాన్సలర్ గా అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలియజేశారు. రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, 19 ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ఉన్నాయని, అన్నింటిని సందర్శించిన తరువాత కార్యాచరణ సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. కర్నూలు మెడికల్ కాలేజ్ మరియు ఆసుపత్రి అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సమయంలో అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి సూపరిండెంట్ వెంకటేశ్వర్లు , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ డాక్టర్ చంద్రశేఖర్ సేవల ను కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మెమోరియల్ గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ మహేష్ ఎండిని , డాక్టర్ చంద్రశేఖర్ మరియు కలెక్టర్ పి.రంజిత్ బాషాలను సన్మానించారు.

# 10 ప్రత్యేక తరగతులకు హాజరయ్యే ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలి

- ఎన్టిఏ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు డిమాండ్

**రాయచోటి మే 03:-** పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు బోధించే ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం స్థానిక డైట్ విద్యా కేంద్రంలో ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి నందు ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రత్యేక తరగతులను ఉదయం నుంచి సాయంకాలం నాలుగు గంటల వరకు నిర్వహించడం సరికాదన్నారు. ప్రత్యేక తరగతులను మధ్యాహ్నం వరకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్, మజ్జిగ అందుబాటులో ఉండే విధంగా పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ రమణయ్య,తోఫీక్, బాలాజీ , షఫీ తదితరులు పాల్గొన్నారు.





# ఆన్లైన్ మోడల్ ఎంసెట్ ఎగ్జామ్‌ను జయప్రదం చేయండి

**● జేవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్**

**ప్రొద్దుటూరు మే 03:-** పట్టణంలో మే 6, 7 తేదీలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే మోడల్ ఎంసెట్ ఎగ్జామ్ జయప్రదం చేయాలని, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ పిలుపునిచ్చారు. శనివారం ఈ విషయమై ఆయన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాహుల్ తో కలిసి ఎంసెట్ విద్యార్థుల చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేవివి రాష్ట్ర కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆన్లైన్ మోడల్ ఎంసెట్ ఎగ్జామ్ ను నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్రంలో ఉన్న ప్రముఖ విద్యావేత్తలు చేతుల మీదుగా మోడల్ టెస్టు పేపర్ తయారు చేయించడం జరిగిందని వివరించారు. కడప జిల్లాలో ప్రతి సంవత్సరం ఎగ్జామ్ ను నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలోని మే 6,7 తేదిలలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల అటానమస్ డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రంగా నిర్వహించడం జరుగుతుందని, కాబట్టి ఎంసెట్ కోచింగ్ చదివే విద్యార్థిని విద్యార్థులు ఈ మోడల్ టెస్టు పాల్గొని జయప్రదం చేయాలన్నారు మోడల్ ఎంసెట్ ఎగ్జామ్ సమాచారం కొరకు 8297762173 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్, కమిటీ సభ్యుడు అభినయ్, ఎంసెట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మా ఇంటి గురించి మాట్లాడే హక్కు మీకు లేదు



**పులివెందుల టౌన్ మే 03:-** పులివెందుల టిడిప సీనియర్ నాయకులు వెంకట్రామిరెడ్డి వైకాపా నాయకుల పైన సంచలన వ్యాఖ్యలు చేశారు శనివారం ఉదయం తన నివాసంలో మాట్లాడుతూ వెంకట్రామిరెడ్డి కేవలం పేరు కోసమే అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను అప్పటి ముఖ్యమంత్రి చేత ప్రారంభోత్సవం చేయించారు అని అన్నారు పెండింగ్ ఉన్న నిర్మాణాలు ఎందుకు ప్రారంభించారు అని ప్రశ్నించారు కాంట్రాక్టర్లకు గత ప్రభుత్వం లో కోట్లలో బిల్లులు పెండింగ్ లో పెట్టారు అని పేర్కొన్నారు కాంట్రాక్టర్లకు జగన్ బిల్లులు ఇవ్వకపోవడం వల్లే కొన్ని నిర్మాణాలు పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు మెడికల్ కాలేజ్ పూర్తి నిర్మాణం కాకపోయినా ప్రారంభించారు 2017 సంవత్సరం లో గాలి వానలకు నష్టపోయిన పంటలకు టిడిపి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింది పార్టీ తరపున రైతులను వైకాపా నాయకులు జగన్ ను కోరితే అయ్యే పని కాదు అన్నారు.. ఇప్పుడు పార్టీ తరపున కోటీ ముప్పై లక్షలు చెల్లిస్తాం అంటున్నారు. 2023 సంవత్సరం లో పవన్ కళ్యాణ్ ఒక్కో కౌలు రైతుకు లక్ష రూపాయలు చొప్పున సాయం చేశారు అప్పటికి పవన్ ఎమ్మెల్యే కూడా కాలేదు ఒక ముఖ్యమంత్రి చేసిన జగన్ ఒక్కో హెక్టార్ కు 21 ఇస్తాం అని చెప్పడం హాస్యాస్పదం అని అన్నారు గత 47 సంవత్సరాలుగా పులివెందుల ప్రజలు వైయస్ కుటుంబానికి అండగా ఉన్నారు నష్టపోయిన రైతులకు కనీసం 50 వేలు సాయం చేయలేరా కేవలం పులివెందుల లో ఉనికి కోసం జగన్ రైతులకు పార్టీ తరపున పరిహారం ఇస్తున్నారు అని అన్నారు లింగాల మండల నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి అని హెచ్చరించారు ఇష్టానుసారం మాట్లాడితే ప్రజలు బుద్ధి చెబుతారు మా నాయకుడు బీటెక్ రవి గురించి మాట్లాడే స్థాయి మీకు లేదు అని అన్నారు ముందు మీ విలువలు తెలుసుకొని తర్వాత మాట్లాడాలి వెంకట్రాంరెడ్డి మాట్లాడారు

# అన్నదానంతో మాత్రమే ఇతరులకు సంతృప్తి

**● 4వ వార్షికోత్సవం సందర్భంగా చల్లాకు పలువురి ప్రశంసలు**

**ప్రొద్దుటూరు మే 03:-** అన్నదానంలో మాత్రమే ఇతరులకు సంతృప్తిగా ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య అన్నారు. టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆయన తండ్రి చల్లా శివ రామయ్య యాదవ్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న అన్నదానం శనివారం తో 4వ వార్షికోత్సవంలో అడుగిడిన సందర్భంగా ఆయనతో పాటు పలువురు పట్టణ ప్రముఖులు చల్లా రాజగోపాల్ యాదవ్ ను అభినందించారు. చల్లా మిత్రులు ఆయనతో పాటు అతిథులను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్నదానం ఎంతో శ్రేష్ఠమని, ఏ దానం చేసిన ప్రజలను సంతృప్తి పరచలేమని, కేవలం అన్నదానం తోనే సంతృప్తి పరచగలమని గ్రహించిన చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నదానాన్ని ఎంచుకోవడం, మూడు సంవత్సరాల పాటు నిరంతరాయంగా కొనసాగించడం ప్రశంసనీయమన్నారు. ఎందరో ధనవంతులు పట్టణంలో వున్న చల్లా మాత్రమే నిర్విఘ్నంగా ప్రతి శనివారం పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండు, మైదుకూరు రోడ్డు లోని అన్వర్ థియేటర్ వద్ద, పౌర్ణమి సందర్భంగా టూ టౌన్ పోలీసు స్టేషను సమీపంలోని చిన్నమ్మ పెద్దమ్మ దేవస్థానం వద్దఅన్నదాన కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని వివరించారు. చల్లా కు ఈ కార్యక్రమం మరింత కాలం కొనసాగించే శక్తి ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఎమ్మెల్యే సోదరుడు ఆనంద భార్గవ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ మున్సిపల్ ఇంచార్జ్ ఛైర్మన్లు వి.ఎస్. ముక్తియార్, ఇ.వి. సుధాకర్ రెడ్డి,డిపి కౌన్సిలర్ మహమూద్ గౌస్, నాయకులు బాబు, పెంచలయ్య, జాతీయ బిసి సంఘం రాష్ట్ర అదనపు కార్యదర్శి వెంకట కృష్ణయ్య యాదవ్, చల్లా రవి శంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, బంగి శివప్రసాద్, టైలర్ ప్రసాద్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, నల్లం రవిశంకర్, డ్రైవర్ బాషా, సోమాపురం చక్రవర్తి, జయచంద్ర యాదవ్, గోపవరం సుబ్బరాయుడు, హరీష్, రవి పాల్గొన్నారు.



# యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలకై ఉద్యమించాలి



**దేవనకొండ మే 03:-** నేడు దేశవ్యాప్తంగా యువత అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని ప్రధానంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని తద్వారా ఉద్యోగ , ఉపాధి అవకాశాల సాధన కోసం యువత ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసారావు, ఏఐవైఎఫ్ మాజీ మండల కార్యదర్శి బి.ఎస్ అబ్బాస్ లు అన్నారు. శనివారం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 66వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవనకొండ మండల కేంద్రంలో గల సిపిఐ కార్యాలయం ముందు ఏఐవైఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు బి. రవికుమార్ అధ్యక్షత వహించారు. ముందుగా ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ పతాకాన్ని ఏఐవైఎఫ్ మాజీ మండల కార్యదర్శి బి. ఎస్. అబ్బాస్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్మించాలన్న నవీన భారతాన్ని నిర్మించాలన్నా అది యువతతోనే సాధ్యమవుతుందని వారన్నారు. విద్యా వైద్యం ఉపాధి హక్కుల సాధన కోసం దేశంలోని కోట్లాదిమంది యువత పక్షాన నిలబడి పోరాడుతున్న ఏకైక సంఘం ఏఐవైఎఫ్ మాత్రమేనన్నారు. కేంద్రంలో 11 ఏళ్ల క్రితం అధికారాన్ని కైవసం చేసుకునే ముందు అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలు నెరవేర్చలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, యువజన సంఘం నాయకులు శేఖర్, భాస్కర్, తహ, పరమేష్, విజయ్, రాజశేఖర్, సురేంద్ర, నాగరాజు, రఫీ, విజయ్, షబ్బీర్, దొరబాబు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికుల అవగాహన వారోత్సవాలు



**కడప టౌన్ మే 03:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు, ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు వివిధ రంగాలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు అవగాహన కార్యక్రమాలు వారోత్సవాలను 01-05-2025 నుండి 07-05-2025 వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నాము. మూడవ రోజు అయిన 03-05-2025 వ తేదీన కడప నగరం అప్సర సర్కిల్ నందు అసంఘటిత కార్మికులకు / వ్యవసాయ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, గృహ కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టపరమైన సహాయం, ఆస్తి వివాదాలు, బాల కార్మికులు, ఉద్యోగి-యజమాని సమస్యలు, అసంఘటిత కార్మికులు ఈ-శ్రమ కార్డుల పట్ల అవగాహన పెంచుకోవాలి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, అసంఘటిత కార్మికుల యొక్క సమస్యలను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం, ఉచిత న్యాయ సహాయము, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలపై అవగాహన కలిగించారు. కనీస వేతనాల చట్టం మరియు పని వేళలు మొదలగు వాటిని వివరించారు, ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ మరియు ఇతర నిబంధన చట్టం గురించి వివరించారు, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు, న్యాయసేవాధికార సంస్థ యొక్క విధి విధానాలు తెలియజేశారు, పార లీగల్ వాలంటరీ లు, ప్యానల్ న్యాయవాదుల , లీగల్ ఎయిడ్ క్లినిక్స్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం యొక్క విధి విధానాలు తెలియజేశారు. లోక్ అదాలత్, లోకాయుక్త, ఉపయోగాలు తెలియజేశారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారులు శ్రీనివాసులు మరియు శైలజ, పారా లీగల్ వాలంటరీలు ఈశ్వరయ్య మరియు సురేష్ సహాయం మరియు అసంఘటిత కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా 66వ ఏఐవైఎఫ్ ఆవిర్భవ దినోత్సవం

**బొమ్మనహల్ మే 03:-** రాయదుర్గం కేంద్రంలో ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు కుమార్ వారి అధ్వర్యంలో 66 వ ఏఐవైఎఫ్ ఆవిర్భవ దినోత్సవం కార్యక్రమం నిర్యహించరు,ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కావలి కోట్రేష్ హాజరు కావడం జరిగింది,వారు మాట్లాడుతూ1959 మే 3న ఆవిర్భవించి యువత హక్కుల కోసం నిరుద్యోగ సమస్యలు,తీర్చడానికి సమ సమాజ స్థాపనకై నిరంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను,ప్రశ్నిస్తున్న అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కృషి చేస్తున్నది,ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తున్నాం,అదేవిధంగా “”ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను తిరుపతిలో నిర్వహించడం కూడా జరిగిందనీ,”” దీనికి యువతీ,యువకులు, నిరుద్యోగులు,ప్రజలు, పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది,బెంగాల్ చట్టాన్ని అమలు చేయాలని, ప్రైవేట్ సెక్టార్లలో రిజర్వేషన్స్ అమలు చేయాలని, మతసామరస్యాన్ని కాపాడడం అందరి బాధ్యత అని తెలియజేయడం జరిగింది, దేశవ్యాప్తంగా ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని ఎమ్.యస్.ఎం.ఈ, కంపెనీలు ఏర్పాటు చేస్తూ,స్థానిక నిరుద్యోగులకే అవకాశం ఇవ్వాలని, కంపెనీల ద్వారా భూములు నష్టపోతున్న రైతులకు తగిన నష్టపరిహారాన్ని అందించి,వారికి సత్వరమే న్యాయం చేయాలని,కల్తీ ఆహార పదార్థాలను నిలువరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని,రాష్ట్రవ్యాప్తంగా బెట్టింగ్,గంజాయి,మాదక ద్రవ్యాల అసాంఘిక శక్తులు రెచ్చిపోతున్న ప్రభుత్వం కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు, జిల్లా సమితి సభ్యులు నాగయ్య,గంగాధర్, దినాకర్,ప్రశాంత్ కిషోర్,రామంజి, మల్లికార్జున,వినయ్,మంజు, రమేష్,కార్తీక్,తదితరులు, పాల్గొన్నారు,







# జన్మదిన వేడుకలలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**రామాపురం మే 03:-** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రామాపురంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి మనమడు సాకేత్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొని చిన్నారిని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు.మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి మంత్రివర్యులకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్ కోసమే కిశోరి వికాసం



**పులివెందుల మే 03:-** యుక్త వయసులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తుకు 'కిశోరి వికాసం' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని జెండా మాను వీధి అంగన్వాడి సెంటర్లోఐసీడీఎస్ సూపర్వైజర్ నాగేశ్వరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 2 వ తేదీ నుండి జూన్ 10 వ తేదీ వరకు జరిగే కిషోరి వికాసం వేసవి సెలవుల కార్యక్రమం లో భాగంగా మొదటి రోజు 11 నుండి 18 సంవత్సరాల అమ్మాయిలకు ఒకరికొకరు పరిచయ కార్యక్రమం మరియు భవిష్యత్తు లో వారు నిర్దేశించుకోబేయే లక్ష్యాలు గురించి అవగాహన కల్పిస్తూ, వ్యక్తుల మధ్య సత్సంబంధాలు ఎలా ఉండాలి అన్న విషయం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది అంజనా,భాను, ఏ ఎన్ ఎం సోమేశ్వరి , అంగన్వాడీ కార్యర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుడి కుమార్తె నిశ్చితార్థంలో ప్రముఖులు





**పత్తికొండ మే 03:-**పత్తికొండ సీనియర్ రిపోర్టర్ ఐ న్యూస్ విలేకరి వెంకటేశ్వర్లు కూతురు నిశ్చితార్థం కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. శనివారం పత్తికొండ టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించిన వెంకటేశ్వర్లు కుమార్తె శశికళ, భరత్ నిశ్చితార్థ కార్యక్రమానికి శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్, టిడిపి నాయకులు తుగ్గలి నాగేంద్ర విజయలక్ష్మి దంపతులు పాల్గొని కొత్త జంటను శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ మాజీ కే డి సి సి బ్యాంక్ వైస్ చైర్మన్ ఎస్ రామచంద్ర రెడ్డి దంపతులు సైతం ఈ కార్యక్రమానికి హాజరై కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ జడ్పిటిసి కిట్టన్న, పలువురు విలేకరులు, పెద్దలు పాల్గొన్నారు.

# మద్య నియంత్రణతోనే నేరాలకు అడ్డుకట్ట!



భారీగా మద్యం అమ్మకాలు సాగాలన్నదే ప్రభుత్వాల లక్ష్యంగా ఉంది. మద్యంతో ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రభుత్వాలు గమనించడం లేదు. మద్యం ఆదాయంతో కిలో రూపయి బియ్యం, పెన్షన్లు ఇవ్వడానికి, ఉచి పథకాలకు ప్రభుత్వాలు అలవాటు పడ్డాయి. అందుకే మద్యనిషేధాన్ని అమలు చేయడం లేదు. తాగి చచ్చినా ఫర్వాలేదు... మద్యం అమ్మకాలు సాగాలి.. ఆదాయం పెరగాలన్న ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలు ఇందుకు భిన్నంగా లేవు. నిజానికి ఉచిత పథకాలు ఆపితే మద్యం అమ్మకాల వైపుచూడాల్సి రాదు. తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలపై అదుపు లేకుండా పోతోంది. మద్యం ధరలు పెంచినా అమ్మకాలు ఆగడం లేదు. మద్యం ప్రధాన ఆదాయ వనరు కావడంతో తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలపై అజమాయిషీ లేకుండా పోతోంది. బ్రాండ్ ఏదైనా డబ్బులు తెచ్చి పెడుతోంది. మద్యం, గంజాయి వంటివి అందుబాటులో ఉండడంతో జులాయిలు అకృత్యాలకు తెగబడుతున్నారు. మత్తులో ఉన్న వారిలో దూకుడు స్వభావం, విపరీత ధోరణి ఉంటుంది. ఇదే నేరాలకు దారి తీస్తోంది.విపరీత ప్రవర్తన, సమాజంపై ద్వేష భావం ఉండేవారికి మద్యం మత్తు తోడైతే అది తీవ్రమైన నేరాలకు కారణమవుతుంది. అందువల్ల మద్యం,గంజాయి లభ్యం కాకుండా అరికట్టే మార్గాలు ఆలోచించాలి. అకృత్యాల కట్టడికి ఏం చేయాలన్నది చర్చించాలి. మహిళలపై లైంగిక నేరాలు, అత్యాచారాలకు పాల్పడు తున్న వారిలో మద్యం మత్తులో ఉన్నవారెందరన్నది గణాంకాలు తీయాలి. అలాగే ఎక్కడపడితే అక్కడ మద్యం లభిస్తోంది. దీనికి తోడు గంజాయి లభ్యత కూడా పెరిగింది. చెడు సావాసాలతో మత్తులో మునిగి నేరాలకు పాల్పడుతున్నారు. దీనికంతటకీ నిరుద్యోగం, పనులు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఇవన్నీ అరికట్టేందుకు ఏం చూయాలో ఆలోచించి ముందుకు కదిలితేనే నేరాలను అరికట్టగలం. ఇటీవల గంజాయి కూడా విపరీతంగా పట్టుబడుతోంది. ఎంతగా స్వాధీనం చేసుకున్నా రవాణా ఆగడం లేదు. దీనికి కారణం మార్కెట్లో డిమాండ్ కారణంగా గంజాయి పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం అమ్మకాలతో పాటు నేరాలు, ఘోరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యం మత్తులోనే నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. అత్యాచారలు, దొంగతనాలు, కిడ్నాప్‌లు ఇలా అనేక రకాలైన నేరాలకు మద్యం కారణం అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని అధికారంలోకి వచ్చినప్పుడు నాటి సిఎం జగన్ హామీ ఇచ్చి డొల్ల కంపెనీల బ్రాండ్లతో వేలకోట్లు సంపాదించారు. మద్యం కుంభకోణంపై ఇప్పుడు సిట్ విచారణ సాగుతోంది. మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితిలో లేదు. దీంతో మద్యం అమ్మకాలను బాహాటంగానే ప్రోత్సహిస్తున్నారు. ఇష్టం వచ్చిన బ్రాండ్లతో అమ్మకాలు చేసి ఖజానా నింపుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడా..ఇక్కడా అన్న తేడా లేకుండా నేరాలు పెరుగుతున్నాయి. అంతెందుకు పార్టీ కార్యకర్తలకు మందు లేనిదే కాలు బయట పెట్టడం లేదు. పార్టీ ఏదైనా.. కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాల్లో మద్యంతోపాటు ముక్క లేనిదే కదలడం లేదు. అత్యాచార ఘటనల్లో అనేకం కేవలం మద్యం కారణంగానే జరిగినట్లుగా గుర్తించారు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేయాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా జంకుతారు.అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగు తున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. అలాంటి వారికి మద్యం తోడవుతోంది. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. ఏదైనా అరాచక సంఘటన జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యులకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. చిన్నపిల్లలను కూడా వదలడం లేదు. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించి కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. పోలీసలు దర్యాప్తుల్లో ఇదే తేలుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్చనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగడుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోక పోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు..వరుసగా సామూహిక అత్యా చార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం. ఎందుకంటే వారు చేసే అకృత్యాలకు అధికారపార్టీ వారు లైసెన్స్ ఇవ్వలేదు. వారు మద్యం మత్తులో చేసే ఘటనలు కనుక మద్యం అమ్మకాలపై ఆలోచన చేయాలి. ఇలాంటి ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు వేసేలా చేయాలి. మత్తులో ఉన్నవారికి విచక్షణ ఉండదు. తమ చర్యలపై నియంత్రణ ఉండదు. పశువాంఛ బయటపడే క్రమంలో అమానుష చర్యలకు తెగబడుతుంటారు. అలాంటి సందర్భాల్లో బాధితులు ఎవరైనా వారిని ఎదిరించినా, వారి నుంచి తప్పించుకోవటానికి ప్రయత్నించినా మరింత రెచ్చిపోతారు. హింసాత్మక చర్యలకు దిగుతారు. వీటిని మానసిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. మద్యం మత్తులో ఉండే వ్యక్తికి అదే మైకంలో ఉన్న మరో ఇద్దరు, ముగ్గురు తోడైతే వారి పశుత్వానికి అడ్డూ అదుపు ఉండదు. అలాంటి సందర్భాల్లో వారికి నిస్సహాయంగా, ఎదురించలేని స్థితిలో మహిళలు ఎవరైనా కనిపిస్తే అఘాయిత్యానికి తెగబడతారు. తాను ఒక్కడినే కాదని.. తనతో పాటు మరి కొందరు ఉన్నారన్న భరోసాతో మరింతగా రెచ్చి పోతారు. తమవల్ల వారికి ఏమవుతుందో అన్న భయం కానీ..తరవాత తామేవుతామో అన్న ఆలోచనకానీ ఆ సమయంలో ఉండదు. అందువల్ల యువతకు పని కల్పించడం, ఖాళీగా లేకుండా చూడడం, మద్యంపై నియంత్రణ విధించడం అవసరం అని పాలకులు గుర్తించాలి.

# పెరుగుతున్న నిత్యావసర ధరలు



## • చోద్యం చూస్తున్న ప్రభుత్వాలు

**న్యూఢిల్లీ,మే3:** అడ్డూ అదుపు లేకుండా పెరుగుతన్న నిత్యావసరాల ధరలు సామాన్య,మధ్య తరగతి ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. ఉప్పు, పప్పు, నూనె, పెట్రోల్.. ఇలా అన్నింటి ధరలు అందనంతగా పెరిగిపోతున్నాయి. వీటికి తోడు మందుల ధరలు కూడా సైలెంట్‌గా పెంచేశారు. ఇప్పుడు సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు. వ్యాపారులు కూడా సమయం చూసి ధరలు పెంచేస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ధరలు దాడి చేస్తున్నాయి. పెట్రో ధరలతో అన్నిరకాల వస్తువుల ధరలు దాదాపు రెండింతలు అయ్యాయి. చాయ్ సింగిల్ కనీసం 15 రూపాయలుగా అమ్ముతున్నారు. మూడేళ్లలో నెలసరి ఇంటి ఖర్చులు ఏకంగా 5 వేలు దాటేశాయి. ఈ ధరాఘాతంతో బతకలేక సామాన్యులు బెంబేలెత్తి పోతున్నారు. ఈ ధరలకు తోడు కరెంటు బిల్లులు, పెట్రోల్ బాదుడు కూడా అదనంగా వచ్చి చేరింది. ప్రభుత్వాలు ధరలను అరికట్టే చర్యలకు పూనుకోవడం లేదు. ధరలు పెరగడం సహజం అన్న ధోరణిలో ఉన్నారు. తమకు అందుబాటులో ఉన్న పెట్రోల్, గ్యాస్, విద్యుత్ తదితర వస్తువులపై వడ్డింపులు వేస్తూనే ఉన్నారు. దీనికితోడు జివిస్టీ వడ్డింపులు శరాఘతంగా మారాయి. సామాన్యులు బతకడం దుర్లభంగా మారింది. ధరల పెరుగుదలను తలచుకుంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇంటి ఖర్చు సగటున నెలకు రూ.5వేలకు పైగా పెరిగింది. ప్రతి ఒక్కరిపైనా ఏటా 5 నుంచి 10 శాతం పెంపుతో అదనపు భారం తప్పదు. పంటలు దెబ్బతిని గ్రామాల్లో ఉపాధి కరవైంది. అటు పనుల్లేక, ఇటు ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పుల ధరల్లో పెరుగుదల అధికంగా ఉంది. కరోనా సమయంలో ధరలు భారీగానే పెరిగినా తర్వాత కాస్త నెమ్మదించాయి. కొంతకాలంగా నిలకడగా సాగుతున్నాయి. గతంలో 3 నెలలకు రూ.333 ఉండే రీఛార్జ్.. ఇప్పుడు రూ.666కు చేరింది. దీనికి తోడు వై-ఫై రూపంలో నెలకు రూ.500 వరకు అదనపు భారం తప్పట్లేదు. కేబుల్ టీవీ ఖర్చు రూ.250 వరకు అదనం. ఒక్కో ఓటీటీ ఛానెల్‌కు సగటున రూ.500 చొప్పున నాలుగు తీసుకున్నా.. రూ.2 వేలు. అంటే నెలకు రూ.166 చొప్పున ఖర్చవుతుంది. ఒక్కో కుటుంబంపైనా మొబైల్, కేబుల్ బిల్లుల రూపంలోనే నెలకు రూ.2వేల వరకు అవుతోంది. వై-ఫై, ఓటీటీ తీసుకున్న కుటుంబాలకు నెలకు రూ.1,000 చొప్పున తప్పట్లేదు. 2019 మధ్యలో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.600 వరకు ఉంది. ప్రస్తుతం సిలిండర్ ధర రూ.950అయింది. అప్పటితో పోలిస్తే రాయితీ కూడా తగ్గిపోయింది. రూ.15 చొప్పునే నామమాత్రంగా ఇస్తున్నారు. నెలకు ఒక సిలిండర్ లెక్కన చూస్తే.. ఒక్కో కుటుంబంపై రూ.372 చొప్పున భారం పడుతోంది. ఇక పెట్రోల్, డీజిల్ ధరల గురించైతే చెప్పనక్కర్లేదు. చిరు వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులకు ద్విచక్రవాహనం భారమైపోయింది. నెలకు సగటున 25 లీటర్ల పెట్రోల్ లెక్కన చూసినా రూ.1,100 వరకు ఖర్చు పెరిగింది. 2019లో రూ.75లోపు ఉన్న పెట్రోల్ ధర.. ప్రస్తుతం రూ.121 వరకు చేరింది. లీటరుకు రూ.45కు పైగానే పెరిగింది. ఇంజిన్ ఆయిల్ ధర రూ.300 నుంచి రూ.500కు చేరింది. ఇప్పుడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో మరింత ఎగిశాయి. బ్రాండెడ్ టీపొడి ధర గతంలో కిలో రూ.540 ఉండేది. ప్రస్తుతం రూ.780 చొప్పున విక్రయిస్తున్నారు. అల్లం, యాలకులు, తులసి, అశ్వగంధ వంటి ఉత్పత్తులతో తయారయ్యే ఒక సంస్థ టీ పొడి.. 2019లో రూ.380 ఉండేది. ప్రస్తుతం రూ.560కి చేరింది. లీటర్ పాల ధర గతంలో రూ.55 నుంచి రూ.58 మధ్య ఉండేది. ఇప్పుడు సగటున రూ.64 నుంచి రూ.68 వరకు ఉంది. నెలకు 30 లీటర్లకు రూ.300 అదనంగా ఖర్చవుతోంది. సబ్బులు, డిటర్జెంట్ ఉత్పత్తుల ధరలూ.. 30 శాతం వరకు పెరిగినట్లు అంచనా. వీటికి తోడు ఇంట్లో వాడే ఒంటి సబ్బులు,ఫేస్‌క్రీమ్, షాంపూ ధరలూ రెట్టింపయ్యాయి. పాత్రలు కడిగే సబ్బు ధర మూడేళ్ల కిందట రూ.45 ఉంటే ఇప్పుడు అది 51 శాతం పెరిగి.. రూ.68కి చేరింది. టూత్‌పేస్ట్ ధర 2019లో రూ.79 ఉంటే.. ఇప్పుడు రూ.96 రూపాయలకు పైగానే ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల వస్తువులపైనా ధరలు పెరిగాయి. ఉల్లిపాయల ధరలు 25కిలో దగ్గర స్థిరంగా ఉన్నాయి. అయితే ఇవన్నీ కూడా తగ్గింపే ప్రయత్నాలు చేయడం లేదు.

# పాక్‌పై భారత్ మరో ఆర్థిక దాడి



## • దిగుమతులపై పూర్తి నిషేధం విధింపు

**న్యూఢిల్లీ,మే3:**దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని, పాకిస్థాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత ప్రభుత్వం పాక్ దిగుమతులపై నిషేధం విధించింది. ఈ నిషేధం విదేశీ వాణిజ్య విధానం 2023లో భాగంగా కొత్త నిబంధనగా చేర్చబడింది. దీనిలో భాగంగా, పాకిస్థాన్ నుంచి ఉత్పత్తులు దిగుమతి చేసుకునే లైసెన్సులను రద్దు చేయడం, ఎలాంటి సరుకుల ప్రవేశానికి అనుమతి ఇవ్వకపోవడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ నిషేధంతో పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. భారత ప్రభుత్వం ఈ చర్యను అంతర్జాతీయ వేదికలపై కూడా న్యాయబద్ధంగా నిలబెట్టే ప్రయత్నం చేయనుంది. ఉగ్రవాదంపై సోరులో ఇది ఒకటని తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ సంబంధాలు మరింత దిగజారాయి. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం పాకిస్థాన్ నుంచి అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించింది. జాతీయ భద్రత, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిషేధం వెంటనే అమలులోకి వచ్చింది. రవాణాలో ఉన్న వస్తువులతో సహా పాకిస్థాన్ నుంచి వచ్చే లేదా ఆ దేశం నుంచి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులపై వర్తిస్తుంది.ఈ క్రమంలో పాకిస్థాన్‌లో లేదా అక్కడి నుంచి ఎగుమతి చేయబడిన అన్ని వస్తువుల దిగుమతి లేదా రవాణా అన్నీ కూడా వెంటనే నిషేధించబడతాయి. ఈ నిషేధానికి మినహాయింపు కోసం భారత ప్రభుత్వం ముందస్తు అనుమతి అవసరమని వాణిజ్య మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది.పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో దాయాదితో అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న భాతర్ ఇలా మరో గట్టి షాకిచ్చింది. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది.పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా సరే పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతించబోం. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే.. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. భారత్-పాకిస్థాన్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ-వాఘా సరిహద్దు. ఇప్పటికే దాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. ఇక,2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి దాయాది నుంచి మనం చాలావరకు దిగుమతులు తగ్గించుకున్నాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది. కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే దాయాది నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.పాక్‌లోని కొన్ని పరిశ్రమలు భారత్‌కు చేసే ఎగుమతులపైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ఎ÷-లాస్టిక్స్, విలువైన లోహ సమ్మేళనాలు, మినరల్ ఫ్యుయల్స్, నూనె ఉత్పత్తులు, కొన్ని రకాల పిండి పదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణ ద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి దిగుమతి చేసుకునే వస్తువుల్లో ఉన్నాయి. ఇప్పుడు భారత్ వాటిపై నిషేధం విధించడంతో పాక్‌లో ఆయా రంగాల పరిశ్రమలు కుదేలయ్యే అవకాశం ఉంది. మరోవైపు, పాకిస్తాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆ దేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విధించింది. భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. ఇప్పటికే పాక్ విమానాలకు మన గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే.



# హైదరాబాద్‌కి ఇంకా ఛాన్స్ ఉందా?

ఐపీఎల్ 2025లో సన్ రైజర్స్ హైదరాబాద్ 7వ ఓటమిని మూటగట్టుకుంది. తాజాగా గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచులోనూ ఓడిపోయి..ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టం చేసుకుంది. ప్లే ఆఫ్స్ రేస్ నుంచి ఇప్పటికే చెన్నై, రాజస్థాన్ ఔటయ్యాయి. అయితే ఈ రేసులో సన్ రైజర్స్ వెనకంజలో ఉన్నప్పటికీ ఆరెంజ్ ఆర్మీ జర్నీ ఇంకా క్లోజ్ అవ్వలేదు. ఇప్పటికీ టాప్ 4లోనే నిలించేందుకు సన్ రైజర్స్ కు ఛాన్స్ ఉంది. ఎలాగో చూద్దాం. ఈ సీజన్ లో సన్ రైజర్స్ ఇప్పటి వరకు 10 మ్యాచులు ఆడింది. ఇందులో మూడు మ్యాచుల్లో నెగ్గింది. 7 మ్యాచులు ఓడిపోయింది. ప్రస్తుతం ఆరెంజ్ ఆర్మీ 6 పాయింట్లతో తొమ్మిదవ స్థానంలో కొనసాగుతోంది. దీంతో సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ కు చేరడం ఎలాగోనని అభిమానులు లెక్కలేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఆర్ హెచ్ టాప్ 4లో నిలిచేందుకు 8 నుంచి 10శాతం అవకాశం ఉంది. సన్ రైజర్స్ ఈ సీజన్ లో ఇంకా 4 మ్యాచులు ఆడాల్సి ఉంది. టాప్ 4లో నిలవాలంటే ఇకపై అన్ని మ్యాచుల్లో కచ్చితంగా విజయం సాధించాల్సి ఉంది. అప్పుడే 7 విజయాలు 14 పాయింట్లతో టాప్ 4 రేసులో ఉంటుంది. గతంలో చాలా సార్లు 14 పాయింట్లతో పలు జట్లు ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించాయి. ఈ లెక్కన ఈసారి సన్ రైజర్స్ కూడా ఆ విధంగానే టాప్ లో నిలిచే అవకాశం ఉంది. అయితే సన్ రైజర్స్ నెట్ రన్ రేట్ ఘోరంగా ఉంది. అందుకే హైదరాబాద్ కు భారీ విజయాలు అవసరం ఉన్నాయి. మూడు కంటే ఎక్కువ జట్లు 14కు మించి ఎక్కువ పాయింట్లను సంపాదించకూడదు. అప్పుడే సన్ రైజర్స్ 14 పాయింట్లతో టాప్ 4లో ఉంటుంది. ఇక్కడ నెట్ రన్ రేట్ అత్యంత కీలకం. రన్ రేట్ మెరుగ్గా లేనట్లయితే అసాధ్యం. ఈ లెక్కన హైదరాబాద్ ఇతర జట్ల ఫలితాలపైనా ఆధారపడాల్సింది. ముఖ్యంగా ముంబై, ఆర్సీబీ , గుజరాత్, పంజాబ్ తదుపరి మ్యాచ్ ల ఫలితాలు సన్ రైజర్స్ క్వాలిఫైయింగ్ అవకాశాలపై ప్రభావం చూపుతాయి. హైదరాబాద్ తన తదుపరి మ్యాచ్ లు ఢిల్లీ, కోల్ కతా, ఆర్సీబీ, లఖ్ నవూ జట్లతో తలపడాల్సి ఉంటుంది. ఇందులో ఒక్క మ్యాచులో ఓడినా సన్ రైజర్స్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. గత ఏడాది ఆర్సీబీ ఒక్క శాతం అవకాశంను కూడా వదలకుండా పోరాడి టాప్ 4లోకి దూసుకువచ్చింది. ఈసారి అదే స్పూర్తితో సన్ రైజర్స్ పోరాడితే ప్లే బెర్త్ ఖాయం చేసుకోవడం పక్కా. అయితే ఈ ప్రెడిక్షన్ కాస్త కష్టంగానే ఉన్నా అసాధ్యమేమీ అవ్వదు. ఐపీఎల్ వంటి టోర్నీలో చివరి వరకు ఏదైనా జరగవచ్చు. అందుకే సన్ రైజర్స్ పట్టు వదలకుండా పోరాడాల్సి ఉంది.

# వైభవ్ విషయంలో ఫ్యాన్స్ కాస్త ఓపికగా ఉండాలి

**- టీమ్ఇండియాకు ఆడాలని తొందరపెట్టవద్దు**

**-మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్**



వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లో తాను ఆడిన మూడో మ్యాచ్‌లోనే సెంచరీ బాది అందరి దృష్టి తన వైపునకు తిప్పుకున్నాడు. ఇటీవల గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో 35 బంతుల్లోనే శతకం బాది ఔరా అనిపించాడు. పర్ఫెక్ట్ టైమింగ్‌తో కూడిన బ్యాటింగ్, క్రీజులో అతడి కాన్ఫిడెంట్ చూసి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఈ క్రమంలోనే టీమ్ఇండియా సీనియర్ జట్టు ఎంపిక చేయడంలో వైభవ్? పేరును పరిశీలించాలని డిమాండ్లు వినిపించాయి.అయితే ఈ వ్యవహారంపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ స్పందించాడు. అతడి విషయంలో ఫ్యాన్స్ కాస్త ఓపికగా ఉండాలని అన్నాడు. అప్పుడే టీమ్ఇండియాకు ఆడాలని తొందరపెట్టవద్దని పేర్కొన్నాడు. ఇటీవల ఓ స్పోర్ట్స్ ఛానెల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వైభవ్ కెరీర్?పై గావస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడు టీమ్ఇండియాకు ఆడాలని కోరుకుంటున్నట్లు నెటిజన్లకు తన స్టైల్?లో అర్థం అయ్యేలా వివరించాడు.'వైభవ్ విషయంలో మనమంతా కాస్త ఓపిగ్గా ఉండాలి. ఏ క్రీడలోనైనా కొత్తగా వచ్చిన ప్లేయర్? గురించి ప్రత్యర్థులకు ఎక్కువగా తెలియదు. అందుకే అతడు మరో సీజన్ ఆడడం ముఖ్యం. అప్పుడే కాస్త గుర్తింపు లభిస్తుంది. ఇక ఓ సీజన్?లో రాణించిన ప్లేయర్లపై ప్రత్యర్థులు వచ్చే సీజన్?లో ప్రత్యేక దృష్టి పెడతారు. వాళ్ల ఆటపై అవగాహన వస్తుంది. ఈ క్రమంలోనే ఆయా ప్లేయర్లకు ఓ వ్యూహంతో బంతులేస్తారు'‘ఓ సీజన్?లో రాణించిన ఆటగాళ్లు, నెక్స్ట్? సీజన్?లో విఫలమవడానికి ఇదే కారణం. అందుకే వైభవ్ ఇంకో సీజన్? ఆడాలి. వచ్చే సీజన్?లో దాదాపు అన్ని మ్యాచ్?లు ఆడే అవకాశం కూడా అతడికి ఉంటుంది. ఈ మధ్యలో దేశవాళీ క్రికెట్?లోనూ ఆడతాడు. అందుకే నెక్స్ట్ ఐపీఎల్ సీజన్ ముగిసేదాకా వేచి చూద్దాం' అని గావస్కర్ అన్నాడు.కాగా, ప్రస్తుత ఐపీఎల్‌లో వైభవ్ ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్?లు ఆడాడు. ఇందులో 209.72 స్ట్రైక్ రేట్‌తో 151 పరుగులు చేశాడు. ఇక గతేడాది జరిగిన మెగా వేలంలో వైభవ్?ను రాజస్థాన్ రాయల్స్ రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ సీజన్?లోనే ఐపీఎల్?లో అరంగేట్రం చేసిన అతిపిన్న వయస్కుడిగా రికార్డ్ కొట్టాడు.

# మరో కీలక రికార్డుకు చేరువలో కోహ్లీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 జోరుగా సాగుతోంది. నేడు(మే 3) చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య కీలక మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో అందరి చూపు ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న విరాట్ కోహ్లీపైనే ఉంటుంది. చెన్నైతో జరగనున్న మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ కీలక రికార్డును సృష్టించే అవకాశం ఉంది. ఈ రోజు 51 పరుగులు చేయడం ద్వారా కింగ్ కోహ్లీ డేవిడ్ వార్నర్ రికార్డును కూడా బ్రేక్ చేయగలడు.ఐపీఎల్‌లో ఒకే జట్టుపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ డేవిడ్ వార్నర్ రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం అత్యధిక పరుగుల రికార్డు డేవిడ్ వార్నర్ పేరిట ఉంది. డేవిడ్ వార్నర్ పంజాబ్ కింగ్స్‌తో జరిగిన 26 మ్యాచ్‌ల్లో 1134 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ చెన్నైతో జరిగిన 34 మ్యాచ్‌ల్లో 37.37 సగటు, 125.46 స్ట్రైక్ రేట్‌తో 1084 పరుగులు చేశాడు.ఐపీఎల్‌లో ఒక జట్టుపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లు వీరే..1. డేవిడ్ వార్నర్ - 1134 పరుగులు (పంజాబ్ కింగ్స్‌పై)2. విరాట్ కోహ్లీ - 1130 పరుగులు (ఢిల్లీ క్యాపిటల్స్‌పై)3. విరాట్ కోహ్లీ - 1104 పరుగులు (పంజాబ్ కింగ్స్‌పై)4. డేవిడ్ వార్నర్- 1093 పరుగులు (కేకేఆర్ పై)5. విరాట్ కోహ్లీ - 1084 పరుగులు (సీఎస్కేపై)6. రోహిత్ శర్మ- 1083 పరుగులు (కేకేఆర్‌పై)1100 పరుగులు చేరుకోవడానికి చేరువలో విరాట్ కోహ్లీ ఐపీఎల్‌లో చాలా పరుగులు చేసిన విరాట్ కోహ్లీ ఇప్పటివరకు ఒక జట్టుపై రెండుసార్లు 1100 ప్లస్ రన్స్ చేశాడు. విరాట్ కోహ్లీ ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ జట్టుపై ఈ ఘనత సాధించాడు. ఇప్పుడు విరాట్ కోహ్లీ చెన్నై సూపర్ కింగ్స్‌పై కూడా 1100 పరుగులు పూర్తి చేయగలడు. దీనికి వారికి 16 పరుగులు మాత్రమే అవసరం. ఐపీఎల్ 2025లో విరాట్ కోహ్లీ 10 మ్యాచ్‌ల్లో 63.29 సగటుతో 443 పరుగులు చేశాడు. ఆరెంజ్ క్యాప్ రేసులో విరాట్ కోహ్లీ 5వ స్థానంలో కొనసాగుతున్నాడు. విరాట్ కోహ్లీ 39 ఫోర్లు, 13 సిక్సర్లు కొట్టాడు. ఈ సీజన్ లో ఆర్సీబీ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ నిలిచాడు.

# ఆసియా కప్ టోర్నీ నిర్వహణ ప్రశ్నార్థకం?




కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి వల్ల భారత్- పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలపై ఎఫెక్ట్ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది జరగాల్సిన 2025 ఆసియా కప్ టోర్నమెంట్?లో భారత్ పాల్గొనడంపై గందరగోళం నెలకొంది. ఒకవేళ భారత్ లేకపోతే టోర్నీకి ఆదరణే ఉండదు. స్పాన్సర్లు కూడా ఆసక్తి కనబర్చరు. అందుకే ప్రస్తుత పరిస్థితుల కారణంగా టోర్నీ వాయిదా పడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.'ఆసియా కప్? సెప్టెంబర్?లో జరగనుంది. ఈసారి టోర్నీకి ఆతిథ్య హక్కులు భారత్ వద్దే ఉన్నాయి. కానీ, టోర్నీని యూఏఈ లేదా శ్రీలంక వేదికగా నిర్వహించే ఛాన్స్ ఉంది. షెడ్యూల్ కూడా ప్రకటించాల్సి ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఆసియా కప్ వాయిదా పడే అవకాశం ఉంది. భారత్- పాకిస్థాన్ మధ్య ఇప్పుడు సంబంధాలు సరిగ్గా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో టోర్నీ నిర్వహించే అవకాశాలు చాలా తక్కువ' అని క్రికెట్ వర్గాలు తెలిపాయి. గతంలో ఎప్పుడూ లేనట్లుగా ఈసారి గ్రాండ్?గా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారు. టోర్నీలో 8 జట్లు టీ20 ఫార్మాట్?లో తలపడేలా ప్లాన్ చేశారు. కొత్తగా ఒమన్, హాంగ్ కాంగ్ ఆసియా కప్?లో ఆడనున్నాయి. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంగ్?కాంగ్ జట్లు పోటీ పడనున్నాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్?లు నిర్వహించేలా ప్లాన్ చేశారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ నిర్వహణే ప్రశ్నార్థకంగా మారింది.భారత సీనియర్ పురుషుల జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ టూర్?లో బంగ్లాతో మూడు వన్డే, మూడు టీ20లు ఆడాల్సి ఉంది. అయితే బంగ్లాదేశ్ పర్యటనకు కూడా భారత్ వెళ్లే అవకాశం తక్కువేనని తెలుస్తోంది. ఐసీసీ క్యాలెండర్ ఇయర్‌లో బంగ్లాదేశ్‌తో సిరీస్? ఆడేందుకు వీలు ఉంది. కానీ, ఇది కొనసాగే అవకాశాలు కనిపించడం లేదు. భారత్‌కు సంబంధించిన రాష్ట్రాలపై ఆ దేశ నేత చేసిన కామెంట్స్? దీనికి కారణం' అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.కాగా, ఇరు దేశాల మధ్య భద్రతా కారణాల వల్ల గతంలోనే భారత్- పాక్ ద్వైపాక్షిక సిరీస్?లు రద్దయ్యాయి. ఈ రెండు జట్లు ప్రస్తుతం ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతున్నాయి. అయితే ఈ విషయంలోనూ ఐసీసీ దృష్టిపెట్టాలని రీసెంట్?గా బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పేర్కొన్నారు. మరోవైపు పాక్?తో పూర్తిగా క్రికెట్ సంబంధాలు తెంచుకోవాలని పలువురు మాజీలు అభిప్రాయపడ్డారు.

# ఇంగ్లండ్ పర్యటనకు షమీ కష్టమే

**- షమీ పేలవ ప్రదర్శనపై ఆకాశ్ చోప్రా ఆందోళన**

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేసర్ మహమ్మద్ షమీ పేలవ ప్రదర్శనపై టీమిండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ సీజన్‌లో షమీ తీవ్రంగా నిరాశపర్చాడన్నాడు. షమీ వైఫల్యం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టులోని అతని స్థానంపై ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో మహమ్మద్ షమీ దారుణంగా విఫలమయ్యాడు. 3 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి 48 పరుగులు ఇచ్చాడు. దాంతో అతనికి మరో ఓవర్ ఇచ్చేందుకు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ భయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 38 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఓడించింది. రూ. 10 కోట్ల భారీ ధర పెట్టి షమీని కొనుగోలు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు నిరాశే ఎదురైంది. అతని వైఫల్యం జట్టు విజయవకాశాలు దెబ్బతీసింది.ఇప్పటి వరకు ఆడిన 9 మ్యాచ్‌ల్లో షమీ 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక పరుగులు సమర్పించుకున్న తొలి భారత పేసర్‌గా చెత్త రికార్డ్‌ను మూటగట్టుకున్నాడు. మహమ్మద్ షమీ ప్రదర్శనపై ఓ ఛానెల్‌లో మాట్లాడిన ఆకాశ్ చోప్రా.. అతను ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లడం కష్టమేనని అభిప్రాయపడ్డాడు.'మహమ్మద్ షమీ ఐపీఎల్ ఫామ్ ఆందోళనకు గురి చేస్తోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో షమీ లేకపోవడంతో బుమ్రా ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. ఆ సిరీస్‌లో షమీ ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేదని అంతా అనుకున్నారు. కానీ ప్రస్తుతం షమీ ఫామ్ చూస్తుంటే ఆందోళనగా ఉంది. షమీ బౌలింగ్‌లో పేస్ తగ్గింది. సరైన లెంగ్త్‌ల్లో బౌలింగ్ చేయడం లేదు. షమీ ప్రధాన బలమే పేస్. లైన్ అండ్ లెంగ్త్ బౌలింగ్. కానీ అతని బౌలింగ్‌లో నిలకడ లోపించింది. ఒకే ప్రదేశంలో బంతులు వేయలేకపోతున్నాడు.ఐపీఎల్ తర్వాత భారత జట్టు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడ షమీ ఇలాంటి బౌలింగ్‌తో ఎలా రాణిస్తాడు? గాయం తర్వాత షమీ ఇలా బౌలింగ్ చేయడం తీవ్ర నిరాశకు గురి చేసింది. గాయం నుంచి కోలుకొని గతేడాదిగా ఆడుతున్నా.. అతను ఇంకా రిథమ్ అందుకోలేదు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో మెరుగైన ప్రదర్శన చేసినప్పటికీ.. ఐపీఎల్‌లో మాత్రం అంచనాలను అందుకోలేకపోయాడు. అతని ఐపీఎల్ ప్రదర్శన ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టులోని షమీ స్థానంపై ప్రభావం చూపే అవకాశం ఉంది.'అని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు.



# చెలరేగిన గుజరాత్ టాప్ ఆర్డర్?

శక్రవారం ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఐపీఎల్? మ్యాచ్?లో సన్?రైజర్స్? హైదరాబాద్?పై గుజరాత్ టైటాన్స్ 38 పరుగుల తేడాతో? విజయం సాధించింది. 225 పరుగుల లక్ష్యంతో ఛేజింగ్ మొదలుపెట్టిన సన్?రైజర్స్ హైదరాబాద్ మొదట్లో బాగానే ఆడినప్పటికి, మధ్యలో పరుగులు రాబట్టలేక ఇబ్బంది పడింది. దీనితో చివర్లో మెరుపులు మెరిపించినప్పటికీ ఓటమి పాలైంది. సన్?రైజర్స్? హైదరాబాద్?కు ఇది ఏడో ఓటమి.మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్? టైటాన్స్? నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 224 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ టాప్-3 బ్యాటర్లు చెలరేగి ఆడారు.శుభ్‌మన్ గిల్ (76బీ 38 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు), బట్లర్ (64బీ 37 బంతుల్లో 60 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలు సాధించారు. సాయి సుదర్శన్ (48బీ 23 బంతుల్లో 9 ఫోర్లు) త్రుటిలో అర్ధ శతకం మిస్ అయ్యింది. కాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో జయ్‌దేవ్ ఉనద్కత్ చివరి ఓవర్‌లో 3 వికెట్లు పడగొట్టాడు. కమిన్స్, జీషాన్ అన్సారీ ఒక్కో వికెట్ సాధించారు. తాజా గెలుపుతో గుజరాత్ టైటాన్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానం కైవసం చేసుకునే అవకాశం ఉంది.తరువాత బరిలోకి దిగిన హైదరాబాద్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 186 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (74బీ 41 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లు) చెలరేగి ఆడాడు. కానీ మిగతావారు విఫలం కావడంతో ఆ జట్టు ఓటమిని కొనితెచ్చుకుంది. క్లాసెన్ (23బీ 18 బంతుల్లో 1 ఫోర్లు, ఒక సిక్స్), నితీశ్ కుమార్ రెడ్డి (21లిబీ 10 బంతుల్లో 1 ఫోర్లు, 2 సిక్స్‌లు), ప్యాట్ కమిన్స్ (19లిబీ 10 బంతుల్లో 1 ఫోర్లు, ఒక సిక్స్) తమ వంతుగా పరుగులు చేశారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 2, సిరాజ్ 2, ఇషాంత్ శర్మ, కొయిట్జీ చెరో వికెట్ తీశారు. 10 మ్యాచ్‌లు ఆడిన సన్?రైజర్స్? హైదరాబాద్?కు ఇది ఏడో ఓటమి. దీంతో హైదరాబాద్ ప్లే ఆఫ్స్ అవకాశాలు బాగా సంక్లిష్టం అయ్యాయి. మరోవైపు గుజరాత్ 10 మ్యాచ్‌ల్లో 7 విజయాలతో పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లింది.



ఆదివారం, 04 మే 2025

తెలుగు-వెలుగు





## మరోమారు జోడీ కట్టబోతున్న

# రష్మిక, విజయ్

ఆన్‌స్క్రీన్‌పై కొన్ని జోడీలకు ప్రత్యేకమైన ఫ్యాన్స్ ఉంటారు. అలాంటి ఓ జోడీనే విజయ్ దేవరకొండ- రష్మికలదని చెప్పవచ్చు. వీరిద్దరూ కలిసి వెండితెరపై రెండుసార్లు సందడి చేశారు. వీరిద్దరూ కలిసి 'గీత గోవిందం'లో నటించి మంచి ఆన్‌స్క్రీన్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. దీని తర్వాత 'డియర్ కామ్రేడ్'తో అలరించారు. ఈ చిత్రం కమర్షియల్‌గా హిట్ కాకపోయినప్పటికీ యూత్‌కు బాగా కనెక్ట్ అయింది. కెరీర్‌లో ఎన్ని సినిమాలు చేసినా ఈ చిత్రం వారికెంతో ప్రత్యేకమని గతంలో విజయ్, రష్మిక ఇద్దరూ వెల్లడించారు.ఇప్పుడు ఈ జోడీ మరోసారి ప్రేక్షకులను పలకరించనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా మైత్రీ మూవీస్ పెట్టిన ఓ పోస్ట్‌కు రష్మిక రి÷-లపై ఇవ్వడంతో ఆ వార్తలకు బలం చేకూరింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'కింగ్‌డమ్'తో బిజీగా ఉన్నారు. దీనితో పాటు ఆయన మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందనున్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే నెల నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనుందని సమాచారం. ఇప్పుడీ చిత్రంలో విజయ్ సరసన రష్మిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై నిర్మాణసంస్థ ఓ పోస్ట్ పెట్టింది. వేచి చూద్దాం అని అర్థం వచ్చేలా ఉంది. దీనికి రష్మిక ఓకే..' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పోస్ట్ చేశారు. దీంతో వీరిద్దరి జోడీ ఖరారైందని అభిమానులు భావిస్తున్నారు. ఇదే నిజమైతే ముచ్చటగా మూడోసారి ఈ జోడీని చూడొచ్చని సంబరపడుతున్నారు.

## చిరు సరసన మరోమారు

# నయనతార



**• అనిల్ రావిపూడి చిత్రం కోసం ప్రయత్నాలు**

చిరంజీవి, అనిల్ రావిపూడి కలయికలో వస్తున్న చిత్రంపై అనేకానేక ఊహాగానాలు వస్తున్నాయి. ఇందులో చిరుకు సరసన నయనతారను తీసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన ఈ చిత్రం ఇప్పుడు రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో చిత్రబృందం పడింది. ఇందులో చిరుకు జోడీగా ఇద్దరు కథానాయికలు కనిపించనున్నట్లు- ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, అందులో ఓ నాయిక పాత్ర కోసం నటి నయనతారను తీసుకునేందుకు చిత్ర వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై నయన్‌తో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు- జరిగితే ఇది చిరు - నయన్‌ల కాంబోలో హ్యాట్రిక్ సినిమా కానుంది. వీళ్లిద్దరూ గతంలో 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' సినిమాల్లో కలిసి సందడి చేశారు. ఇక ఈ చిత్రంలో మరో పాత్ర కోసం ఓ యువ నాయికను ఖరారు చేయనున్నారు. వినోదం, యాక్షన్, కుటుంబ అంశాలతో అల్లుకున్న కథతో రూపొందనున్న చిత్రమిది. చిరంజీవి దీంట్లో శివ శంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో కనిపించనున్నారు. హీరో వెంకటేశ్ ఓ ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.

# శ్రీలీలకు మరో లక్కీ ఛాన్స్



ఒక్కప్పుడు ఐటమ్ సాంగ్స్ కోసం సెపరేట్ గా కొంత మంది హాట్ బ్యూటీలు ఉండే వారు. లేదంటే సెపరేట్‌గా కొంత మోడల్స్ అని ఐటెం గర్ల్స్ అని విదేశాల నుంచి తెల్ల తోలు బ్యూటీలని దింపే వారు. ఎందుకంటే హీరోయిన్‌లు ఇలాంటి పాటలు చేయడానికి నిరకరించేవారు. కానీ ప్రజంట్ స్టార్ హీరోయిన్స్ మాత్రం ఐటెం సాంగ్స్ చేసేందుకు ఏ మాత్రం వెనకాడడం లేదు. క్రేజ్‌కి క్రేజ్, రెమ్యునరేషన్‌కి రెమ్యునరేషన్ వస్తుండడంతో అసలు వదులుకోవడం లేదు. ఇందులో భాగంగా తాజాగా టాలీవుడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల.. మరో స్టార్ హీరోతో ఐటెం సాంగ్ చేసే ఛాన్స్ దక్కిందట. మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లు సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఇందులో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఇందులో ఓ మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నాడట బుచ్చిబాబు. దీని కోసం రామ్ చరణ్ సరసన శ్రీ లీల స్టెప్పులు చేయబోతోందట. ఈ ఫుల్ ఎనర్జిటిక్ మాస్ సాంగ్‌తో థియేటర్ దద్దరిల్లేలా చేయనుందట శ్రీలీల. ఈ వార్తల్లో ఎంత వరకు నిజం ఉందో తేలినప్పటికీ ప్రజంట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## చిక్కుల్లో గాయకుడు

# సోనూ నిగమ్



ప్రముఖ గాయకుడు సోనూ నిగమ్ (చిక్కుల్లో పడ్డారు. ఇటీవల బెంగుళూర్‌లో జరిగిన ఓ ప్దర్శనలో పలహాల్గామ్ ఘటనపై అనుచితంగా నోరు పారేసుకున్నాడు. దీంతో ఇప్పుడు అతనిపై అంతా మండిపడుతున్నారు. అక్కడ ఓ అభిమాని తనతో దురుసుగా ప్రవర్తించాడని ఆయన వెల్లడించారు.సోనూ నిగమ్ వేదికపై పాటలు పాడుతున్న సమయంలో ఓ అభిమాని కన్నడలోనే పాడాలంటూ డిమాండ్ చేశాడు. దీంతో సహనం కోల్పోయిన సోనూ పాటలు పాడడం ఆపేసి కన్నడ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. పహాల్గాం విషాదాన్ని ప్రస్తావించారు. 'పహాల్గాంలో ఏం జరిగిందో దానికి ఇదే కారణం. కచ్చితంగా ఇదే.. ఇప్పుడు మీరు ఏం చేశారో అలాంటి కారణంగా ఆ దాడి జరిగింది. డిమాండ్ చేసే ముందు కనీసం మీ ముందు ఎవరున్నారో చూడండి' అని ఘాటు-గా స్పందించారు. సోనూ భాషను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినప్పటికీ కొందరి మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో ఆయన భాషా విద్వేషాన్ని రెచ్చగొట్టారని కన్నడ ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సింగర్‌పై కొంతమంది ఆడియన్స్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు- సమాచారం.

## ప్రేమలో పడ్డ జానులిరి,

# దిలీప్ దేవ్‌గన్




ప్రముఖ ఫోక్ డ్యాన్సర్ జానులిరి గురించి ఈ నడుమ ఓ విషయం బాగా వైరల్ అవుతోంది. యూట్యూబర్, ఫోక్ సింగర్ అయిన దిలీప్ దేవ్ గన్ తో ప్రేమలో ఉందని.. త్వరలోనే వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నా రంటూ వార్తలు వచ్చాయి. కొన్ని రకాల ట్రోల్స్, మీమ్స్ కూడా వచ్చాయి. దీంతో జానులిరి తీవ్ర ఆవేదనతో వీడియో చేసింది. తనపై ట్రోల్స్ తట్టుకోలేకపోతున్నానని.. చనిపోవాలని ఉందంటూ వీడియోలో ఏడ్చేసింది. ఆ వీడియో సంచలనం రేపుతున్న క్రమంలోనే.. దిలీప్ దేవ్ గన్ వీడియో రిలీజ్ చేశాడు. 'మీరందరూ అనుకున్నట్టు- నేను, జానులిరి పెళ్లి చేసుకోబోతున్నాం. రీసెంట్ గా నేను పెట్టిన పోస్టులో ఉన్నది జానులిరినే' అంటూ తెలిపాడు దిలీప్. మేం ఎలాంటి తప్పు చేయలేదు. మనస్ఫూర్తిగా కలిసి ఉండాలని నిర్ణయించుకున్నాం. అందుకే పెళ్లి చేసుకోబోతున్నాం. త్వరలోనే మా పెళ్లి జరుగుతుంది. మా ఇంట్లో ఒప్పుకున్నారు. వాళ్ల ఇంట్లో కూడా ఒప్పుకున్నారు. మీరు మమ్మల్ని ఎంత ట్రోల్స్, మీమ్స్ చేసినా తట్టుకునే శక్తి మాకు ఉంది. మీ అందరి సపోర్ట్ మాకు ఉంటు-ందని కోరుకుంటున్నాను' అంటూ చెప్పుకొచ్చాడు దిలీప్. ఇంకేముంది ఈ వీడియో క్షణాల్లోనే వైరల్ అయిపోతోంది. ఫోక్ ఇండస్ట్రీలో జానులిరి ఎంత ఫేమస్సో.. దిలీప్ కూడా అంతే ఫేమస్. డ్యాన్సర్ గా జానులిరి, సింగర్ గా దిలీప్ చాలా ఫేమస్. దిలీప్ ఛానెల్ లో జానులిరి కొన్ని ఫోక్ సాంగ్స్ కూడా చేసింది. అప్పటి నుంచే వీరిద్దరి మధ్య పరిచయం పెరిగి ప్రేమగా మారిందని తెలుస్తోంది. రీసెంట్ గా దిలీప్ ఓ సంచలన పోస్టు పెట్టాడు. అతను ఓ అమ్మాయితో క్లోజ్ గా ఉన్న పిక్ పోస్టు చేశాడు. కానీ అందులో ఆమె ముఖం కనిపించలేదు. అయితే ఆమె జానులిరినే అని అందరూ కనిపెట్టేశారు. అప్పటి నుంచే ఈ రూమర్లు ఎక్కువయ్యాయి. మొత్తానికి వీరిద్దరూ ఒక్కటి అవుతుండటం పెద్ద సంచలనమే రేపుతోంది.




## ప్యారడైజ్ షూటింగ్

# ప్రారంభం




**• నాని లేకుండానే చిన్ననాటి ఘటనలపై షూట్**

నాని హీరోగా నటించిన హిట్ థర్డ్ కేస్ అద్భుతమైన వసూళ్లు సాధిస్తూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. మొదటి రోజు 43 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించిన ఈ చిత్రం, రెండో రోజు 29 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ రాబట్టినట్లు- ప్రచారం జరుగుతోంది. ఆ సంగతి పక్కన పెడితే, ది ప్యారడైజ్ షూటింగ్ నుంచి ప్రారంభమైంది. అయితే, ఇంకా హిట్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉండడంతో నాని షూట్‌లో పాల్గొనడం లేదు. ఈ నేపథ్యంలోనే నాని చిన్ననాటి ఎపిసోడ్ షూట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నాని అమెరికా ప్రమోషన్స్ కోసం వెళ్లారు. ఆయన అమెరికా నుంచి తిరిగి వచ్చి కొంత రెస్ట్ తీసుకోబోతున్నాడు. ఆ తర్వాత నాని కూడా ఈ షూట్‌లో జాయిన్ కాబోతున్నాడని, 18 నుంచి జరగబోయే షూట్‌లో పాల్గొనబోతున్నట్లు- తెలుస్తోంది. ఇక ముందుగా టాకీ పార్ట్ కొంత షూట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు ఉన్నాయి. రిలీజ్ చేసిన గ్లింప్స్‌తోనే ఒక్కసారిగా ఈ సినిమా మీద అన్ని వర్గాల్లో చర్చ మొదలైంది. సికింద రాబాద్ ప్యారడైజ్ ప్రాంతం నేపథ్యంలో ఈ కథ సాగుతున్నట్లు- ప్రచారం జరుగు తోంది. ఒక రకంగా రియల్ ఇన్సిడెంట్స్‌ని బేస్ చేసుకుని కథ రాసుకున్నట్లు- కూడా ప్రచారం జరుగుతోంది, కానీ దీనికి సంబంధించిన అధికారిక క్లారిటీ- ఇంకా లేదు. ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్య ంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాను సహనిర్మాణం చేసేందుకు సరిగమ సంస్థ కూడా రంగంలోకి దిగినట్లు చెబుతున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656